అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వాం తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

నెం 725

అమృతాంజనము -60- సంవత్సరముల నివచ పరీక్షించినది!

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 42. సంచిక 172 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 22-9-1955 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా.

రూ 500 తీసుకునే ఉద్యోగులు కూడా 'పనివారు'గా పరిగణిన



19 వ తేదీన న్యూఢిల్లీకి వచ్చిన లావోస్ యువరాజు సవాంగ్ వతానా విమానాశ్రయంలో భారత సాయుధబలాల విన్యాసపూర్వక అభివందనాన్ని అందుకొన్నారు.

నాడూ నేడూ కూడా మీరు మా మిత్రులే

లావోస్ యువరాజుకు ప్రధాని హామీ

న్యూఢిల్లీ, సెప్టెం 20: "లావోస్ ప్రజలను మేము పూర్వమే కాదు; ఇప్పుడూ కూడా మా మిత్రులుగా భావిస్తున్నాము. మన ఇరుదేశాల స్నేహమూ మరింత సన్నిహితమై వర్ధిల్లి, ఉభయులకూ ప్రయోజన ప్రదాయకం కాగలదని ఆశిస్తున్నాను" అని భారత ప్రధాని నెహ్రూ అన్నారు.

ఢిల్లీ వచ్చిన లావోస్ యువరాజు సవాంగ్ వతానా, యువరాణి సవాంగ్‌ల గౌరవార్థం, ప్రధాని రాష్ట్రపతి భవన్‌లో విందు చేశారు. ఈ సందర్భంలో లావోస్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావిస్తూ లావోస్‌కు తోడ్పడవలసిన బాధ్యత భారతదేశంపై పడినదనీ, లావోస్, ఇండోచైనాలోని ఇతర రాష్ట్రాలూ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడంలో, భారతదేశం తన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వహిస్తున్నదని

5 వ పేజీ చూడుడు

ఐక్యరాజ్యసమితిలో సవచైనాకు స్థానం

ప్రస్తుతం చర్చించరాదని అధిక సంఖ్యాకుల నిర్ణయం

న్యూయార్క్, సెప్టెంబరు 20: ఐక్యరాజ్య సమితి దశమ సర్వసభ్య సమావేశం ప్రారంభమైన వెంటనే, సోవియట్ విదేశాంగమంత్రి మాలటావ్ లేచి, సమితిలో సవచైనాకు స్థానం ఇవ్వాలని కోరారు. ఉత్తర కొరియాలో అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జ్ దీన్ని ప్రతిఘటిస్తూ ఈ విషయమై వర్తమాన సమావేశంలో చర్చ పనికి రాదని ఒక ప్రతిపాదన చేశారు. అమెరికా ప్రతిపాదనకు 42 మంది అనుకూలంగా 12 మంది ప్రతికూలంగా ఓటుచేశారు. ఆరుగురు తటస్థంగా ఉన్నారు.

మొరాకో స్వపరిపాలన పథకం

అమలు జరిపేందుకు ఫ్రెంచి ప్రధానికి స్వేచ్ఛ

పారిస్, సెప్టెంబరు 20: మొరాకో స్వపరిపాలనకు ఫ్రెంచి ప్రధాని తయారు చేసిన పథకాన్ని ప్రతిఘటిస్తున్న మంత్రులు నేడు ఆయన పథకానికి అంగీకరించారు.

8 రోజులనుంచీ ఈ పథకాన్ని అడ్డగిస్తున్న రక్షణమంత్రి జనరల్ కేనిగ్ నీ, విదేశాంగమంత్రి త్రాబులేనీ పథకాన్ని ఆమోదించటమో, రాజీనామా ఇవ్వటమో చేయవలసిందని ప్రధాని ఫోర్ హెచ్చరించారు. దీనితో వారి అడ్డంకులన్నీ కట్టిపోయినవి. ఆయన సూచనలకు మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.

మొరాకోలో ప్రస్తుత సుల్తాన్ స్థానంలో ముగ్గురు సభ్యులతో ఒక రీజన్సీ సంఘాన్ని ఏర్పరచాలని ఫోర్ పథకం ప్రతిపాదిస్తున్నది. ఇందులో ఇద్దరు సభ్యుల నియామకం జరిగిపోయింది. మూడో సభ్యుడి విషయంలో ఇప్పుడు సంప్రతింపులు జరుగుతున్నది. మూడో సభ్యుడి నియామకాన్ని మొరాకో వ్యవహారాల మంత్రి జూలీ, మొరాకోలో రెసిడెంట్ జనరల్ అయిన జనరల్ దలాతూర్‌లకు విడిచి వేయాలని ప్రధాని ఫోర్ చేసిన సూచనకు మంత్రివర్గం

5 వ పేజీ చూడుడు

డిసెంబర్లో బుల్గానిన్ రాక

మాస్కోలో రాయబారి కార్యాలయ ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 20: సోవియట్ ప్రధాని మార్షల్ నికొలాయ్ బుల్గానిన్ నవంబర్ చివరలోనో డిసెంబర్ మొదట్లోనో భారత దేశానికి వస్తారని భారత రాయబారి కార్యాలయం నేటికడ్డ ప్రకటించింది. ఈ ప్రయాణం విషయమై బుల్గానిన్‌తో సంప్రదించే నిమిత్తం భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ అయన్ను నేడు కలుసుకున్నారని రాయబారి కార్యాలయాధ్యక్షుడొకరు తెలియజేశారు.

జూన్ నెలలో భారత ప్రధాని సోవియట్ యూనియన్‌ని సందర్శించి వెళ్లారు. దానికి ఇదిబదులు. పిలుపు అంతమంది సమాచారులను తీసుకుని భారత దేశానికి రావలసిందని అప్పుడు నెహ్రూ బుల్గానిన్‌ని ఆహ్వానించారు.

సమితి సమావేశం ఇవాళ అందరూ ఒక నిముషం మౌనం పాటించి ప్రార్థన జరపడంతో ప్రారంభమైంది గత సంవత్సరపు అధ్యక్షుడు ఎల్ కోవాస్ క్లైఫెన్స్ స్థానే నెదర్లాండ్స్ విదేశాంగ మంత్రి డా॥ జోసెఫ్ రూన్స్ సమావేశాన్ని ప్రారంభించారు, వెంటనే సోవియట్ విదేశాంగ మంత్రి మాలటావ్ ప్రసంగించడానికి అనుమతి కోరి, సవచైనా సభ్యత్వసమస్య ప్రస్తావించారు.

అనుకూల వాతావరణం

ఈ సమస్య ఎన్నాళ్ళుగానో అపరిష్కృతంగా ఉండిపోతున్నదనీ ఇప్పుడిక దీనిని వాయిదా వేయడానికి చూపదగు కారణాలు ఏమీ లేవనీ ఆయన అన్నారు. ఇతఃపూర్వం కన్న ప్రస్తుత సమావేశంఎంతో అనుకూలమైన వాతావరణంలో జరుగుతున్నదనీ జెనీవాలో జరిగిన అగ్రరాజ్య చతుష్టయాధినేతల సమావేశ ఫలాలే ఇందుకు నిదర్శనమనీ అన్నారు, "అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితులను ఉపశమింప చేయవచ్చునన్న స్థైర్యం కలుగుతున్నది. అపరిష్కృత సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ సమావేశం, ఈ పరిస్థితులూ చాలా అనుకూలంగా ఉన్నవి, అని మాలటావ్ అన్నారు.

చైనాకు స్థానం ఇవ్వడానికి మూడున్న అభ్యంతరాలు కృత్రిమమైనవంటూ, వీటిని చూడగా, ఇందులో న్యాయం లేదన్న సంగతి విదితమవుతున్నదన్నారు. దీనివల్ల సమితి పలుకుబడికి దెబ్బ అన్నారు. ఈ నాడు సమితిలో చైనా ఆక్రమించవలసిన స్థానంలో, ఎవరికీ ప్రతినిధులు కానివారు కూర్చుంటున్నారని ఆయన విమర్శించారు.

చరిత్రాత్మక పరిణామం

ఆసియాలో చరిత్రాత్మకమైన మార్పును ఎవరూ ఆపలేరని మాలటావ్ అన్నారు. బాండుంగ్‌లో జరిగిన ఆసియా ఆఫ్రికా దేశాల మహాసభ

5 వ పేజీ చూడుడు

లోక్‌సభలో పారిశ్రామిక వివాదాల చట్టసవరణ ప్రతిపాదన

అప్పీళ్ల విచారణ సంస్థల రద్దు: ఉద్యోగ నిబంధనల మార్పుకు 21 రోజుల నోటీసు అవసరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: నెలకు రూ 500 జీతం మించని 'అజ్మాయిషీ', 'సాంకేతిక' ఉద్యోగులను కూడా 'పనివారు'గా పరిగణించడానికి, అప్పీళ్ల విచారణ సంస్థలను రద్దు చేయటానికి వీలుగా పారిశ్రామిక వివాదాల చట్టం (1947) లో, పారిశ్రామిక ఉద్యోగ నియమాల చట్టం (1946) లో సవరణలు కల్పించడానికి కార్మిక మంత్రి శ్రీ ఖండూభాయ్ లోక్‌సభలో బిల్లు ప్రతిపాదించారు.

యజమాని కొన్ని కొన్ని నిర్దిష్ట ప్రయోజనాలకు ఉద్యోగ నిబంధనలను మార్చదలంచితే, 21 రోజుల ముందుగా ఆ విషయమై పనివారికి నోటీసు ఇవ్వాలని కూడా ఈ సవరణ ఆశయం.

సవరణ బిల్లులోని ఇతర అంశాలు: ఒకపనివాడిమీద ఒకచర్య నడుస్తున్న సందర్భంలో యజమాని అతనిమీద మరొకచర్య జరపదలిస్తే, దానికి సంబంధించిన నియమాలప్రకారం వ్యవహరించాలి. కాని మొదటితగాదా తేలకుండానే అతనిని పనిలోనుంచి తొలగించదలిస్తే అతనికి ఒకనెల జీతం యిస్తూ,అట్లా తొలగించటానికి ముందు మొదటి తగాదా విచారిస్తున్న అధికారికి దరఖాస్తు పెట్టుకోవాలని యీబిల్లు నిర్దేశిస్తున్నది.

తగాదాకు సంబంధించిన వ్యవహారాల్లో చట్టరీత్యా ఉన్న రక్షణలు పనివారికి ఉంటూనే ఉండగలవు. కొంత పరిమితిలో కార్మిక ప్రతినిధులకు యీ తగాదాకుగాని, తదితర అంశాలకుగాని సంబంధించిన విషయాలన్నిటిలోనూ రక్షణ ఇవ్వబడుతుందని యీ బిల్లు విధిస్తున్నది.

పారిశ్రామిక వివాదాల విచారణకు మొదట్లోవున్న లేబర్ కోర్టులు, ఇండస్ట్రియల్ ట్రిబ్యునళ్లు, నేషనల్ ట్రిబ్యునళ్లు అనే మూడురకాలసంస్థలు ఏర్పాటు చేస్తారు.

వ్యాపార సంస్థల నిర్వహణ

రాజ్యసభలో చర్చల రీతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: లోక్‌సభ ఆమోదించి పంపిన కంపెనీల బిల్లుపై రాజ్యసభ చర్చ కొనసాగించింది. అధిక సంఖ్యాకులు మేనేజింగ్ ఏజన్సీ ఉండాలా కూడదా అన్న విషయం పైనే మాట్లాడారు. అయితే, ఈబిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఆమోదింపచేసి శాసనం చేయాలని ప్రభుత్వం ఆదుర్దా చెందుతున్నదనీ ఇప్పుడు ఈ సభలో సవరణలుచేస్తే బిలును మళ్లా లోక్‌సభకు పంపవలసి వస్తుంది కాబట్టి, సవరణలకు విముఖంగా ఉన్నదనీ, లాబీలలో చెప్పుకుంటున్నారు. ఈ వదంతులవల్ల ఇవాళ చర్చ అట్టే హుషారుగా సాగలేదు.

చర్చలో పాల్గొన్నవారిలో మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని ప్రతికూలించే శ్రీ భూపేష్ గుప్తా ప్రభృతులు ఈ పద్ధతికి వెంటనే స్వస్తి చెప్పాలన్నారు. దీన్ని బలపరచే శ్రీ చందులాల్ పరీఖ్ మొదలగువారు, మన దేశ పారిశ్రామికాభివృద్ధిలో ఈ పద్ధతి వల్ల జరిగిన మేలు చాలా ఉన్నదని, అందువల్ల ఇప్పుడిది ఉండాలనీ వాదించారు.

శ్రీ ఎన్. జి. రంగా మాత్రం, ఈ పద్ధతి రద్దుచేయడానికి బిల్లులో ఇచ్చిన నాలుగేళ్ల వ్యవధినీ, ప్రభుత్వం సద్వినియోగం చేసుకుని, ఈలోగా, మేనేజింగ్ ఏజన్సీల స్థానంలో పనిచేయడానికి తగు వ్యవస్థలను తయారు చేయాలనీ, సిబ్బందికి శిక్షణ ఏర్పాట్లు చేయాలనీ అన్నారు.

విదేశీ పెట్టుబడులను ప్రతికూలిస్తూ శ్రీ భూపేష్‌గుప్తా చేసిన వాదాలను పురస్కరించుకొని, ఇక్కడ ఉక్కు కర్మాగారం కట్టడానికి సోవియట్ రష్యా సహాయంకూడా తీసుకుంటున్నాముగదా అని రంగాగారు అన్నారు. విదేశీ పెట్టుబడిదారులు కొన్ని హామీలు అడుగుతారు. అవన్నీ దేశ పారిశ్రామిక విధానానికి అనుగుణంగానూ, సముచితంగాను ఉన్నవో లేదో చూచి, నిర్ణయాలు చేసే పూచీ ప్రభుత్వానిదే పార్లమెంటుదీ అని ఆయన అన్నారు.

శ్రీ కిషన్‌చంద్ (పి. ఎస్. పి.) బిల్లులో ఎన్నో అంశాలు పరస్పర విరుద్ధంగా ఉన్నవన్నారు. డా॥ సుబ్బరాయన్, బి. పి. అగర్వాల్, ఆర్. పి. సిన్హా మొదలగువారుకూడా ఈ చర్చలో మాట్లాడారు.

ఢిల్లీలో భారత వైద్య పరిషత్తు

స్థాపనకు బిల్లు

న్యూఢిల్లి, సెప్టెం 21: ఢిల్లీలో అఖిల భారత వైద్యశాస్త్ర పరిషత్తును నెలకొల్పేందుకు ఆరోగ్యమంత్రి రాజకుమారి అమృత్ కౌర్ లోక్‌సభలో ఒక బిల్లును ప్రతిపాదించింది. ఇక్కడ వివిధ వైద్యకళాశాలలకు ఆదర్శంగాఉండేట్లు గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను బోధిస్తారు. ఆరోగ్య శాస్త్రంలోకూడా ఉన్నతశిక్షణ నిస్తారు. ఈ సంస్థల డిగ్రీలను, డిప్లొమాలను బిరుదులను ఇవ్వవచ్చు.

ఇది వైద్యకళాశాలలను, దంతవైద్య కళాశాలలను, నర్సింగ్ కళాశాలలను, గ్రామీణ, నగర ఆరోగ్యసంస్థలనుకూడ నిర్వహించవచ్చు.

1955-56 లో ఈ పరిషత్తుకోసం 69 లక్షల 68 వేలు కేటాయించబడ్డది.

కృష్ణా గోదావరినదుల తీరుల పరిశీలన

కేంద్రజల విద్యుత్ సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: కేంద్ర ప్రజల విద్యుత్ సంఘం గోదావరి, కృష్ణా జలాల వినియోగానికి అవసరమైన పరిశీలన ఆరంభించడానికి నిశ్చయించుకొన్నట్లు తెలియవస్తున్నది.

ఈ నదులక్రింద వున్న భూముల సారభేదాలను నదుల జలాలను అభివృద్ధి కోసం వినియోగించడానికి వున్న అవకాశాలను పరిశీలన చేస్తారు. అయితే ప్రస్తుతం ఏ ప్రాజెక్టునూ దృష్టిలో ఉంచుకొని ఈ పరిశీలన కొనసాగడం లేదని తెలియవస్తున్నది.

ఈ నదులలో ప్రవహించే నీరు, వర్షపాతం, నీటి మట్టాలు, మొదలైన వివరాలను ఈ నదులమీదవున్న ఆయా రాష్ట్రాలవద్దనుంచి అదివరకే పోగుచేసి వుంచారు. ఇప్పుడు ఈ నదులలో చేయ ఉపనదులు, వాటివల్ల ఏర్పడుతున్న పరిస్థితులను గురించికూడా సమాచారాన్ని ప్రోగుచేసి, తమకు పంపించవలసిందిగా ఈ సంఘం రాష్ట్రాలను కోరుతున్నారు. ఇటువంటి పని సాగించలేని రాష్ట్రాలు వుంటే, యీ సంఘమే ఆ పని చేస్తున్నారు.

బ్యాంకు ఉద్యోగుల స్థితిగతులు

లోక్‌సభలో బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెం 21: శ్రీ కేంద్ర గడ్కర్ సిఫార్సుల కనుగుణంగా బ్యాంకు ఉద్యోగుల స్థితిని మార్చుచేయడానికి అనుమతించే బిల్లును లోక్‌సభలో కార్మికమంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ప్రవేశపెట్టారు. ఇది ఐదేళ్లపాటు అమలులో వుంటుంది. నిబేధికను అమలుపరచడంలో ఏవయినా భేదాభిప్రాయాలూస్తే కార్మిక అప్పీళ్ల విచారణ సంఘంగాని, మరేదయినా పారిశ్రామిక తగాదాల విచారణ సంఘంగాని పరిష్కరిస్తుంది.

రాష్ట్ర ప్రణాళికపై శాసనసభ చర్చ

కర్నూలు, సెప్టెంబరు 21: రాష్ట్ర ప్రణాళికని కరస్వరూపం తయారయ్యే యీలోపుగా, సభ్యులు తమ సూచనలు నలభయి యివ్వడానికాను, శాసనసభలో అవకాశం ఉంటుందని ప్రణాళిక మంత్రి పంతులు గారు చెప్పారు. అయితే అవకాశం ప్రస్తుత సమావేశంలోనే ఉంటుందా అనే విషయం చెప్పలేమన్నారు. ప్రణాళిక గురించి సభ్యులెవరైనా అడిగితే అవసరమైన సమాచారం యిస్తామనిగూడా ఆయన చెప్పారు.

జాతీయ పరిశ్రమల అభివృద్ధి సంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: జాతీయ పరిశ్రమల అభివృద్ధి సంఘ సమావేశం కేంద్ర వాణిజ్యశాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అధ్యక్షతన కలకత్తాలో జరుగుతుంది.

రష్యాచే తూర్పు జర్మనీకి స్వాతంత్ర్యప్రదానం

అయితే పశ్చిమరాజ్యాలకు పోటీగా సేనలను ఉంచాలని ఒప్పందం

మాస్కో, సెప్టెంబరు 20: తూర్పు జర్మనీకి సర్వ స్వాతంత్ర్యాన్ని ఇచ్చే ఒప్పందంమీద సోవియట్ ప్రధాని బుల్గానిన్, తూర్పు జర్మన్ ప్రధాని గ్రోటెవోల్ సంతకాలు చేశారు. పశ్చిమ జర్మనీలో పశ్చిమ రాజ్యాల సేనలు ఉన్నంత వరకూ తూర్పు జర్మనీలో సోవియట్ సేనలు ఉండేందుకు ఈ ఒప్పందం అనుమతిస్తున్నది. అయితే ఈ సేనలుకానీ, సోవియట్ ప్రభుత్వంకానీ తూర్పు జర్మన్ ఆంతరంగిక వ్యవహారాల్లో ఎలాటి జోక్యం కలిగించుకోవని హామీ ఇచ్చారు.

దేశీయ, విదేశీయ వ్యవహారాల్లో తూర్పు జర్మనీకి స్వాతంత్ర్యం ఇస్తున్న ఈ ఒప్పందం జర్మనీ ఏకీకరణ జరిగేవరకూ, లేదా ఉభయులూ దానిని రద్దుచేసుకోవాలనో, మార్చుచేయాలనో నిశ్చయించే వరకూ అమల్లో ఉంటుంది. పశ్చిమ జర్మనీకి స్వాతంత్ర్యం ఇస్తూ పశ్చిమరాజ్యాలు కొంతకాలం కిందటే ఒప్పందం చేసుకున్నవి.

ఈ ఒప్పందంపై సంతకాలు నేటి సాయంత్రం 5-30 క్రెమ్లిన్ భవనంలో జరిగినవి. అనుకున్న వేళకన్నా 20 నిమిషాలు ఆలస్యంగా ఇది జరిగింది. చివరి క్షణాల్లో కొన్ని సంప్రదింపులు అవసరమయి ఉండవచ్చునని భావించబడ్డది. కాని ఉభయ ప్రతినిధులూ చిరునవ్వులతో నే కనిపించారు.

సంతకాలు జరిగేటప్పుడు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి క్రుష్చేవ్, సోవియట్ ఉపప్రధానులు కగనోవిచ్, మాలెంకోవ్, పెర్వుఖిన్ ప్రభృతులు రక్షణమంత్రి జుకోవ్, తూర్పుజర్మన్ ఉపప్రధానులు ఉల్బిష్టు, సు[illegible] విదేశాంగమంత్రి డా॥ [illegible] బోలెట్స్ హాజరయినారు.

చైనా - అమెరికా సంప్రదింపులు

రెండో అంశంపై చర్చకు అమెరికా సమ్మతి

జెనీవా, సెప్టెంబర్ 20 చైనా, అమెరికా ప్రతినిధుల మధ్య జరుగుతున్న సంప్రదింపుల్లో పౌరులపరస్పర విషయమై ఒప్పందం కుదిరి అమలు జరగటం ప్రారంభించిందికనుక, ఇంక ఇతర వివాదాంశాలపై చర్చ జరపటానికి అమెరికా ప్రతినిధి అలెన్ డాన్స్ అంగీకరించినట్లు తెలుస్తున్నది. పౌరుల పరస్పర మార్పిడి ఒప్పందం కుదిరిందికనుక ఇతర వివాదాంశాలమీద చర్చ (చర్చనీయాంశాల్లో రెండో అంశం) జరపాలని లోగడచైనా ప్రతినిధి సూచించగా, అది అమలు జరిగేవరకూ రెండో అంశంమీద చర్చించేది లేదని అన్నారు.

ఇప్పుడు ఇతర అంశాలమీద చర్చకు అమెరికా అంగీకరించటంవల్ల ఈ ప్రతిబంధక తొలగిపోయినట్లే అని చెప్పక తప్పదు.

తూర్పు యూ[illegible] పశ్చిమ జర్మనీ

రాయబార సంబంధాలపై బాన్ వైఖరి

బాన్, సెప్టెంబర్ 20: రాయబార సంబంధాలు నెలకొల్పుకునేందుకు తూర్పు యూరప్ కమ్యూనిస్టు రాజ్యాలు చేసే ప్రతిపాదనలను పశ్చిమ జర్మనీ కొంత పస్తాయింపుతోనే పరిశీలిస్తుందని పశ్చిమ జర్మన్ విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకరు చెప్పారు. రష్యాతో రాయబార సంబంధాలను నెలకొల్పుకున్నంత మాత్రాన తూర్పు ఇతర కమ్యూనిస్టు దేశాలతో సంబంధాలు పెట్టుకోదలి[illegible] ఆయన అన్నారు.

"రష్యాతో కా[illegible] ధాలు పెట్టుకున్నా[illegible] వల్ల జర్మనీ ఏకీకరణ[illegible] జర్మన్ ఖైదీల విడుదల[illegible] కాళం ఉన్నది. [illegible] దేశాలతో మాట[illegible] లేవు "అని ఆయన అన్నారు.

బర్మా[illegible] 20 కోట్ల సహాయం

పదికోట్లు అప్పు పదికోట్లు అరువు

న్యూఢిల్లీ, సెప్టెంబరు [illegible] పదికోట్ల రూపాయలు అప్పు భారతప్రభుత్వం సమ్మతించా[illegible] కోరిక పురస్కరించుకొని ఇప్పుడిట్లు భారత విదేశాంగ [illegible] ప్రకటనలో వివరించారు.

ఈ ఋణం కాకుండా, [illegible] కొనుక్కునే సరుకులను [illegible] రూపాయలవరకూ అరువు కూడా ప్రభుత్వం సమ్మ[illegible]

ఈ వ్యవహారాలపై [illegible] చేయడానికి బర్మాకుండి[illegible] త్వరలో వస్తుంది.

అర్జెంటీనా సైనిక ప్రభుత్వం లొంగుబాటు

రాజధానిలో పెరాన్ అనుచరుల కడపటి ప్రతిఘటన

బ్యూనోస్‌ఐర్స్, సెప్టెంబర్ 21: అర్జెంటీనాలో విద్రోహులు కోరిన ప్రకారం బేషరతుగా లొంగిపోయేందుకు అర్జెంటీనా సైనిక ప్రభుత్వం ఒప్పుకొన్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నేడు బ్యూనోస్ ఐర్స్ నగరంలో పెరాన్ అభిమానులు విద్రోహులతో కడపటి పోరాటం జరిపారు. పెరాన్ పతుపు కార్యాలయంలో దాదాపు అయిదారు వందలమంది పెరాన్ అభిమానులు దృఢంగా నిలబడి పోరాటం సాగించారు. విద్రోహి సైనికబలం అంతా దానిమీదికి ఉరికింది. టాంకులు వచ్చి ఆకస్మికంగా అగ్నివర్షం కురిపించినవి. ఆ దెబ్బలకు భవనంలో ఉన్న ఆయుధాల కొట్టు పేలిపోయి భవనం యావత్తూ అంటుకున్నది. శత్రువుల అగ్నివర్షానికీ, లోపల జరిగిన పేలుడుకూ ఇంచుమించుగా ఏడెనిమిది మరణించారు. ఒకరిద్దరు మాత్రం చెరువు పైకెత్తుకుని ఉక్కిరి బిక్కిరయి బయటపడ్డారు.

రాజధాని సమీపంలోని రయోకాంతియోగ నౌకాస్థావరంలో, ఒక విద్రోహి క్రూయిజర్‌మీద జరిగిన సంప్రదింపుల్లో, సైనిక ప్రభుత్వం ప్రతినిధి చేజేరతుగాలొంగిపోవటానికి నిన్నరాత్రి అంగీకరించారట. ఆ తరవాత కొన్ని గంటలకు పెరాన్ పతుకార్యాలయంమీద ఈ దాడి జరిగింది.

కార్మికులు తిరగబడుతారని భయం

పెరాన్ పతుమయిన లేబర్ జనరల్ కాన్ ఫెడరేషన్ తిరిగి విప్లవం ద్వారా పెరాన్ అధికారంలోకి తీసుకునివచ్చేందుకు ప్రయత్నించవచ్చునని విద్రోహుల రేడియో నిన్నరాత్రి హెచ్చరిక చేసింది. కార్మికులు ఆయుధసన్నాహాలుచేసుకుంటున్నారనీ, వాళ్లతో పోరాటానికి సిద్ధపడాలనీ విద్రోహుల రేడియో హెచ్చరిక చేసింది.

పెరాన్‌కోసం వెతుకులాట

తిన్నస్థానంలో అధికారాన్ని వహించిన సైనికనాయకులు విద్రోహులతో సంప్రదింపులు ప్రారంభించటంతో, పెరాన్ అదృశ్యమయినాడు. ఆయన ఒకరాత్రి పరాగ్వే రాయబార కార్యాలయంలో దాక్కుని, పరాగ్వేగన పడవలో పరాగ్వే పారిపోప్రయత్నించాడని తెలుస్తున్నది. ఈ వార్త తెలిసి విద్రోహి నౌకాదళాలు ఈ పడవను అటకాయించ ప్రయత్నించారనీ, పీఠి పథకం తెలియగానే, పెరాన్ ఆజోటును వదిలిపెట్టి ఒక కారులో విమానాశ్రయానికి వెళ్లాడనీ, తరవాత సంగతి తెలియదనీవార్తలు వ్యాపించినవి.

శ్రీ ఖండూభాయ్ దేశాయ్ కార్యక్రమంలో మార్పు

కర్నూలు, సెప్టెంబరు 19: ముందు నెలలో విజయవాడ, విశాఖపట్టణాలు సందర్శించాలని కేంద్ర కార్మికమంత్రి శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం మారిపోయింది. దీనికి బదులుగా ఉప కార్మికమంత్రి శ్రీ అలీదాలి జఫర్ భాయ్ అక్టోబరు 7 వ తేదీని జరిగే భీమా ప్రారంభోత్సవానికి పారిశ్రామిక సహకారానికి ప్రారంభోత్సవం జరపగలరని తెలుస్తున్నది.

నోటీసు

మా కంపెనీ తాలూకు నెం 720578 పాలసీదారైన శ్రీమతి కె. సౌభాగ్యమ్మ తమ పాలసీ పోయినట్లు, అది ఎవరికి దొరుకుటం గానీ, లేక తాకట్టుపెట్టటం గానీ జరుగనట్లు తెలియజేశారు. సక్రమమైన ఆక్షేపణలు ఏమీ ఈ ఆఫీసుకు ఈ తేదీలగాయతు 16 రోజులలోగా చేరనిపక్షంలో, పైన పేర్కొన్న పాలసీ రద్దుచేయబడి, ఆమె పేరుతో మరొక డూప్లికేట్ పాలసీ జారీ చేయబడును.

సెక్రటరీ, హిందుస్థాన్ కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్, కలకత్తా. 19-9-55.

కావలెను

అనేకరంగుల్లో ఫోటో-ఆఫ్‌సెట్‌తో తయారైన రకరకాల (శ్రేష్టమైన అర్టుక్యాలెండరు అమ్ముటకు ఏజెంటు కావలెను. మంచిరిమ్యూనరేషన్ రాగలదు. National Calendar Mfg. Co., Howrah.

రైసు మిల్లు వేలం నోటీసు

తూర్పు గోదావరి జిల్లా తుని గ్రామంలో వున్న శ్రీరామకృష్ణా రైసు మిల్లు అందుకు సంబంధించిన గొడవున్ను, స్టీము యింజను బాయిలరు, సామానులు పగయిరాలతో సహా వల్లిక్కు వేలం, సదరు మిల్లు అవరణలో మిల్లు పార్టనర్లు అందరి తరపున చక్కా శ్రీరామమూర్తి గారి చేత జరుపబడును. సదరు వేలం 26-9-1955 తేదీ బుధవారం 9 గంటలకు ప్రారంభింపబడును. వేలం పాడుకోదలచినవారు వేలం జరగుటకు సదరు చక్కా శ్రీరామమూర్తి గారి వద్ద నుండి తెలుసుకోవచ్చును.

రైసు మిల్లు పార్టనర్ల తరపున పవరు ఆఫ్ అటర్నీ హోల్డరు చక్కా శ్రీరామమూర్తి. బర్మా షెల్ ఏజంటు, బ్యాంకరు, తుని.

తెలుగు షార్ట్ హాండ్

మిక్కిలి సులభము. టక్కాని "KEY" దీనిలో వేయబడ్డది. స్వయంగా నేర్చుకొనవచ్చును. రు 2/- అన్ని గ్రేడ్ పరీక్షలకు పనికి వస్తుంది. డజన్‌కానిన 2 ఉచితము.

పి. శివరామయ్య, టీచరు, ఆదోని.



అంతర్జాతీయ వాణిజ్య, సుంకవిధానాల ఒప్పందం

ప్రభుత్వ వైఖరికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: అంతర్జాతీయ వాణిజ్య విధానాల ఒప్పందాన్నీ, దాని నమనుసరించి భారతప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్నీ లోక్‌సభ ఆమోదించింది. దేశీయ పరిశ్రమలను రక్షించుకునేందుకు దిగుమతి నిర్బంధాలను విధించటంలో ఈ ఒప్పందంవల్ల ఎట్టి ఆటంకమూ కలగదని వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి హామీ ఇచ్చారు.

భారతప్రభుత్వం భారతీయ వస్త్ర పారిశ్రామికులకు మరుపుఇచ్చి బహిరంగా ముడిపదార్థాలు సప్లయిచేయిస్తున్నదని లాంకషైర్ పారిశ్రామికులు చేస్తున్న ఆరోపణలను వాణిజ్యమంత్రి ఖండించారు. దేశంలో వస్త్రోత్పత్తి దారుడికీ, నాడకందారుడికీ కూడా గిట్టేంపు అయేటు భారతప్రభుత్వం నిర్ణయిస్తుందికాని, లాంకషైర్ పారిశ్రామికులకోసం దాని ధరను పెంచదని ఆయన ఉద్ఘాటించారు.

అంతర్జాతీయ వాణిజ్యవిధానాల ఒప్పందాన్నీ, భారతప్రభుత్వ విధానాన్నీ ఆమోదించాలన్న తీర్మానాన్ని శ్రీ వి. వి. గాంధీ ప్రతిపాదించారు. ఒప్పందం వెనకటికన్న సవరణజరిగినా కూడా, భారతదేశ ఆర్థికాభివృద్ధికి ప్రతికూలమయినదనీ, అందువల్ల దాని ని ఇంకా సవరించవలసివున్నదనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. కె. బాసు ప్రతిపాదించిన సవరణ నోటిపోటుతో వీగిపోయింది.

కుటీరపరిశ్రమలకు మహా మీలు

చర్చలో శ్రీ టి. ఎస్. విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ అమెరికా, బ్రిటన్లు కొన్నికొన్ని సరుకులకు మినహాయింపులను సంపాదించినట్లే, భారతదేశం కుటీరపరిశ్రమల ఉత్పత్తులకు అంతర్జాతీయ ఒప్పందంనుంచి మినహాయింపును సంపాదించి ఉండవలసిందని అన్నారు. ఈ ఒప్పందానికి అంతర్జాతీయ ద్రవ్యనిధితో ముడిపెట్టాలని బ్రిటన్ చేస్తున్న ప్రతిపాదనను శ్రీ రెడ్డి ప్రతిఘటించారు.

ఒప్పందంలో చేరటంవల్ల భారతదేశానికి ఎంతనష్టం వస్తున్నదో ప్రభుత్వం వివరించాలని శ్రీ ఎస్. వి. రామస్వామి కోరారు. భారతదేశం మొత్తం ఆసియాదేశాలన్నిటి శ్రేయస్సునూ మనసులో పెట్టుకుని వ్యవహరించాలని శ్రీ ఆర్. వేలాయుధన్ సూచించారు. ఆసియాదేశాలు పాశ్చాత్య ఆర్థిక సామ్రాజ్యవాదంనుంచి బయటపడాలని హెచ్చరించారు.

అంతర్జాతీయ వాణిజ్య విధానాల ఒప్పందంతో ఇంక ముందు సంప్రదింపులు జరిపేటప్పుడు దేశాన్ని ఎంత శీఘ్రంగా పారిశ్రామికం చేయవలసివున్నదీ అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని శ్రీ హరిశ్చంద్రహెడా అన్నారు.

శ్రీ ఎస్. వి. జాదరీ మాట్లాడుతూ వాణిజ్య విధానాల ఒప్పందంలో లోటుబాట్లను సరిచేయకపోతే, పనిచేయడిన దేశాలకు పోనిరకరము వుతుందని హెచ్చరించారు. భారతదేశం ఇంకా బ్రిటన్ సామ్రాజ్యానికి ప్రత్యేక వాణిజ్యభాగస్వాములను (ఇంపీరియల్ ప్రిఫరెన్స్) ఇస్తున్నందుకు విమర్శించారు.

వాణిజ్య విధానాల ఒప్పందం వంటి వాటికి భారతదేశం ఎడంగా ఉండవలదని శ్రీ కె. సి. పాండియా అన్నారు. బర్మా, పాకిస్థాన్ సింహళం వంటి దేశాలు మనకు అన్యాయం చేయకుండా భారత ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలని శ్రీ యు. ఎం. త్రివేదీ హెచ్చరించారు.

చర్చకు శ్రీ కృష్ణమాచారి జవాబిస్తూ ఈకింది అంశాలను తెలియజేశారు.

"బ్రిటిషు సామ్రాజ్యదేశాల ప్రత్యేక సౌకర్యాలను గురించి 1958లో కొక్కటేయగా, అది మనకే లాభసాటిగా తేలింది. అంతర్జాతీయ వాణిజ్య విధానాల ఒప్పందంలో కమ్యూనిస్టుదేశాలు తేరగూడదన్న నిషేధం లేదు. అదేకాకుండా త్వరలోనే ఇందులో తేరవచ్చు.

ఇటీవల కొన్నిరకాల విదేశీ వస్తువుల మీద దిగుమతి సుంకాలు తగ్గించబడ్డవి. అయితే దానివల్ల మన చిన్నపరిశ్రమకు పోటీ ఏర్పడటంకానీ, ఎగుమతి దిగుమతుల తేడా మనకు ప్రతికూలంగా పరిణమించటంకానీ జరగ లేదు.

జపాన్ చవక సరకులతో దేశీ పోటీకి భారతపరిశ్రమలు దెబ్బ తినగల మన్నమాట నిజమే అయితే ఈ విషయంలో భారతప్రభుత్వం త్వరలోనే జపాన్‌తో ఒక సమాధానానికి వచ్చి, భారతీయ పరిశ్రమలకు జపాన్‌వల్ల అన్యాయంపుపోటీ రాకుండా చేయటం సాధ్యపడుతుందని అనుకుంటున్నాను.

అంతర్జాతీయ వాణిజ్యవిధానాల ఒప్పందంద్వారా ప్రపంచ ఉత్పత్తుల ధరలను నిలకడగా ఉంచేట్లు చేయటం అవసరం. ఈ ఒప్పందం భారతదేశంలో వస్తువుల ధరలను ఏ విధంగానూ పడగొట్టలేదనే నా నమ్మకం. ఒప్పందంలో తీసుకున్నవి కొన్నిరకాలకు ఒప్పందం ఏ విధంగానూ అడ్డుకాదు. మనదేశపు ఎగుమతి, దిగుమతులను ఏ విధంగానూ బాధించదు."

అనంతరం ఆమోదతీర్మానం ఆమోదించబడ్డది.

ఒరిస్సాలో ఆహారక్షామం

వరదకాలంలోనే పరిస్థితి మెరుగు

కటక్, సెప్టెం 20: ఒరిస్సారాష్ట్రంలో జాజ్‌పూర్ ప్రాంతంలో వరదల బాధపడుతున్న వేలకొలది జనానికి ఆహారక్షామం ఏర్పడినదని ఈ ప్రాంతంలో పర్యటించిన నిలేఖరి తెలియజేస్తున్నారు. జాజ్‌పూర్ ప్రాంతంలో బ్రాహ్మణీ వైతరణీనదులు పొంగి సుమారు పయ్యిమైళ్లే ప్రాంతం పూర్తిగా ముంచెత్తివేశాయి. యీ ప్రదేశంలో మూడువంతులలో రెండువంతులు జలమయమైపోయాయి. బ్రాహ్మణీ వైతరణీనదులు చాలాచోట్ల గట్లు తెంచుకొని వరదపట్లు తొక్కుతూ ప్రవహించాయి. పంటలు, గుడిసెలు కొట్టుకుపోయాయి. చాలామంది జనం నిలవనీడలేక అల్లాడుతున్నారు. నిరుటి కరువువల అసలే అయోమయంగావున్న ఆహార పరిస్థితి ఈ వరదదెబ్బవల్ల పూర్తిగా అధ్వాన్నమయింది. సుమారు నెయ్యిగ్రామాలకి విపత్తు సంభవించింది.

వరదతీసి బెడదను బయట పెట్టింది

ఈ గ్రామాలకు ఆహారపదార్థాలు మొదలైనవి నిత్యావసర వస్తువులు సరఫరాచెయ్యడం కూడా ఒక పెద్దసమస్యగా పరిణమించింది. వరద తొక్కడగా వున్నప్పుడు పనివలదాలద్వారా కొంత సహాయం చెయ్యడానికి వీలుంటేది. ఇప్పుడు వరదనీరు తీసిపారేయడం వల్ల ఈసౌకర్యంకూడా తొలగిపోయింది. రోడ్లుకూడా బాగా దెబ్బతిన్నాయి. ఇందువల్ల పీలైనంతవరకు నాపలలో ఆహారపదార్థాలు సంపించి, ఆ తరవాత ఇవి కూలీలద్వారా వరద బాధితులకు సరఫరా చేయిస్తున్నారు. జాజ్‌పూర్ సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. భాస్కరరావు వరదల పరిస్థితి విషయమై ఒక ప్రకటనచేస్తూ జాజ్‌పూరు ప్రాంతంలో 21 విభాగాలలోను 10 విభాగాలు పూర్తిగా జలమయమైపోయాయనీ ఇంకా బారుఖూర్‌పూర్ ప్రాంతంలో కూడా 15 విభాగాలు పూర్తిగా దెబ్బతిన్నాయనీ ఇల్లాగే ధర్మశాల ప్రాంతంలో బ్రాహ్మణీ వరదలవల్ల 17 విభాగాలలోను 16 విభాగాలకు వరదదెబ్బతగిలిందనీ అన్నారు.

దాళవాపంటపై ఆశ

అధికారనివేదిక ఇంకా చేరలేదుగాని, మొత్తం మూడులక్షల ఎకరాలలో రెండులక్షల ఎకరాల పంటలు స్వాహాఅయిపోయాయని అంచనావేశారు. వరద తీసివేసిన ప్రాంతాలలో రైతులు ప్రభుత్వం విత్తనాలసరఫరా చేస్తే దాళవాపంట వేసుకోగల్గుతామని ఆశపడ్డారు. పరిస్థితులింతగా విషమించినా పొలాలలో ఒండ్రుమన్ను నిలవకుండడం వల్ల దాళవాపంటలైనా బాగాపండగలవని రైతులూ ఆశాభావంతో నిరీక్షిస్తున్నారు.

మహానంది వరదలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో వైద్యదళాలు సహాయకార్యక్రమాలు జరుపుతున్నాయి. బ్రాహ్మణీ వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో ప్రభుత్వము, పోలీసు సహాయంచేస్తున్నారు.

విదేశీ వ్యాపార సుంకాలఒప్పందం

వెనుకపడిన దేశాలకు సహాయకారి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: "విదేశీ వ్యాపారం, సుంకాలు' వ్యవస్థకు సంబంధించిన కొత్తఒప్పందం సమగ్రంగా వున్నది అని అనడం సాధ్యపడని విషయమే అయినా, ఇది పూర్వం ఒప్పందం కన్నా బాగున్నదని, అందువల్ల పాత ఒప్పందంలో కొన్ని మార్పులు చేసి, కొత్తగా తయారు చేసిన ఈ ఒప్పందాన్ని ప్రభుత్వం ఆమోదించడానికి సిద్ధం అవుతున్నదని వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి లోక్‌సభలో తెలియజేశారు.

ఈ ఒప్పందాన్ని గురించిన శ్వేతపత్రాన్ని పార్లమెంటు ముందు వుంచారు.

శ్రీ కృష్ణమాచారి ఇలా అన్నారు: మన చేతులను ఈ ఒప్పందం అంతగా బంధించదు. అయితే దీనివల్ల మన మీద పడే బాధ్యతలు వట్టి ఋణాల్లాగా కన్పించడం సబబే. కాని, ఇందులో చేరుతున్న ఇతర దేశాలు కూడా చాలా వున్నాయి. వాటికి కూడా ఇల్లాంటి బాధ్యతలు వుంటాయి. గాబట్టి వాటిని మనం ఆస్తులు అని అనుకోవచ్చు."

"అదీకాక ఇందులో చెనకబడి వున్న దేశాలను గూర్చి కొన్ని మినహాయింపులు పొందుపరచబడి వున్నాయి. అంతవరకు అది బాగానే వుంది. కొంత కాలం ఇలాటి దేశాలు అంతర్జాతీయమైన తమ వ్యాపారాన్ని సరిగా నిర్వహించుకోవడం ఈ ఒప్పందానికి విరోధం కాదు. ఇందువల్ల ఈ దేశాలు అభివృద్ధి చెందినప్పుడు, ఆ నిర్బంధాలు తొలగుతాయి. అప్పుడు వ్యాపారం బాగా జరుగుతుంది. దిగుమతులు పెరుగుతాయి. ఇప్పుడు సుపరిష్కృతమైన ఈ ఒప్పందంవల్ల చెనకబడి వున్న దేశాలకు వాణిజ్య విషయాలలో మంచి స్వాతంత్ర్యం దొరకడానికి వీలుగా కూడా వీలు కల్పుతున్నది."

ఈ శ్వేతపత్రంమీద జరిగిన చర్చలో శ్రీ జి. డి. సోమానీ, శ్రీ కె. కె. బాసు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ జి. ఎస్. బన్సాల్, శ్రీ వి. వి. గాంధీ ప్రభృతులు మాట్లాడారు. చర్చ ఇంకా పూర్తి కాకముందే సభ లేచింది.

చెనిటివారికి సాంకేతిక శిక్షణ

ఏర్పాట్లుండాలని విజ్ఞప్తి

ముస్సూరీ, సెప్టెంబరు 20: అంధులైన వయోజనులకు ఏర్పాటు చేసినట్లుగానే చెనిటివారికి కూడా సాంకేతిక శిక్షణ కేంద్రాలు నెలకొల్పాలని భారతప్రభుత్వాన్ని కోరడానికి నిన్నటినుంచి ప్రారంభమైన గోష్ఠిలో పేడు తీర్మానించారు. వయోజనులలో చెనిటివారికి విద్య గరపడం, వారి సంక్షేమం విషయమై యీ గోష్ఠి ప్రారంభమైంది. ఎ, బి, తరగతి రాష్ట్రాలు ద్వితీయ ప్రణాళికా కాలంలో ఇట్టి కేంద్రాలు నెలకొల్పాలని అభ్యర్థించారు. చెనిటివారు, మూగవారు, వివిధ ఫ్యాక్టరీలలో పని చేస్తున్నారు కాబట్టి వీలుగా ఉచిత వేతనాలు సంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని నిశ్చయించారు. చిత్రాలు, కరపత్రాలు, రేడియో ప్రసంగాలద్వారా ప్రజలకు ఈసమస్య ప్రాధాన్యం తెలిసేటట్లు చేయాలని గోష్ఠిలో పలువురు సూచించారు. ఆరోగ్యశాఖ మహిళా సేవికలు, గ్రామ సేవికలు, ఈ విషయంలో బాగా శిక్షణ పొంది చెనిటి పిల్లల తిలులకు తగు సలహా నివ్వాలని అభిప్రాయపడ్డారు.

మదనపల్లిలో సాంకేతిక విద్యాలయం అవసరం

మంత్రికి పంచాయితీ విజ్ఞప్తి

మదనపల్లి, సెప్టెంబరు 19: ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మదనపల్లిలో ఒక పాలిటెక్నిక్ స్కూలు ఏర్పాటు చేయించమనీ, మదనపల్లి మీదుగా ఒంగోలు నుంచి కొచనూరుకు రైలుమార్గ మొకటి వేయించమనీ కోరుతూ మదనపల్లి పంచాయితీబోర్డు తరఫున అధ్యక్షుడు హాజీగు ఎ. కె. రామచంద్రరావుగారు ఈనెల 17 వ తేదీన ఆంధ్రప్రభుత్వ సహకారశాఖ మంత్రి డి. సంజీవయ్యగారి కొక విజ్ఞప్తి సమర్పించారు.

ఇంజనీరింగు కళాశాల గాని లేదా పాలిటెక్నిక్ గాని ఇక్కడ ఏర్పాటు చేయించే విషయమై శాయశక్తులా కృషి చేస్తానని సంజీవయ్యగారు తమ సమాధానంలో అన్నారు.

ఒంగోలు-కొచనూరు రైలు మార్గం మదనపల్లి మీదుగా వేయించే విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తానన్నారు.

వీ. వి. జానకిగారు బందనలు సమర్పించారు.

సహకారబ్యాంకు కొత్త ఉపవిధి

కుటుంబ సహకార బ్యాంకు కూడా పనిచేయడానికి సహకార శాఖమంత్రి 16 వ తేదీన సంతకాలు చేశారు.

ఆ సందర్భంలో జరిగిన సభకు కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ టి. ఎస్. పంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామ పరపతి సంఘాల సౌకర్యాలు ఈ బ్యాంకుకు సమకూర్చవలసిందిగా కోరుతూ బ్యాంకు పాలకవర్గం మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

బ్యాంకులన్నింటికీ సొంతభవనాలు పరమని మంత్రి తెలు సమాధానంలో అన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రజలకు సహకార సౌకర్యాలను వివరించి ఇట్లా అన్నారు: "గ్రామీణ బ్యాంకులు అనేది గ్రామాలలో వ్యవసాయదారుల నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటయ్యాని, అందువల్ల ఈపట్టణ బ్యాంకులకు గ్రామీణ పరపతి సంఘాల సౌకర్యాలు సమకూర్చడం చట్టరీత్యా సాధ్యం కానిపని.

ప్రియులు ఎస్. వి. పాపన్నగారు పంకట సుబ్బారెడ్డిగారలు కూడా మాట్లాడారు.

ప్రియులు వి. తిమ్మారెడ్డి, ఆర్. వాసుదేవరెడ్డి, టి. జ. సుబ్బ, జిల్లా కార్యదర్శి శ్రీ యూ కె. [illegible] శ్రీ చంద్రశేఖరం గారలు కూడా సభకు వచ్చారు. వీ. రామన్నగారు వందనములు సమర్పించారు.

లిస్బన్‌లో సంసారం వదలివచ్చిన గోవన్

సన్మానం చేయబోతే మూర్ఛపడ్డాడు

లండన్, సెప్టెంబరు 20: పోర్చుగల్‌లో పోర్చుగీసు అధ్యాపకుడుగా పనిచేస్తున్న డా॥ లూసియోడిమిరాండా అనే గోవన్ తన పదవికి రాజీనామా యిచ్చాడని తెలిసింది. గోవాపట్ల పోర్చుగీసుల వైఖరికి నిరసనగా ఇలా రాజీనామా చేశారు.

ఆయన వారంరోజులక్రితం ఇక్కడకు వచ్చాడు. ఆయన భార్య, పిల్లలు, ఇంకా పోర్చుగల్‌లోనే వున్నారట. గోవాసమితి నిన్న ఆయన గౌరవార్థం ఒక సభ ఏర్పాటు చేసింది. కాని ఎంతో సేపటికీ సభకు రాకపోయేసరికి స్నేహితులు అయిన గదికి వెళ్ళి చూశారు. అక్కడ ఆయన స్మృతి లేకుండా పడివున్నాడు. వెంటనే ఆస్పత్రిలో చేర్చారు.

సత్యాగ్రహోద్యమంలో పాల్గొనడానికి బొంబాయిలోని గోవన్ సాయకులతో సంబంధం ఏర్పరచుకోవాలని ఈయన ప్రయత్నిస్తున్నాడని గోవా సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

లిస్బన్‌పై వత్తిడి

ప్రభుత్వం కలిగించలేక పోయిందని విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: గోవా సమస్యపై తీవ్రమను, ప్రజల్ని, గనుక విశ్వసించి నట్లయితే, ఉద్యమాన్ని తాత్కాలికంగా ఆపుజేయడానికి వచ్చిన సూచనలను పరిశీలించి వుండే వాళ్ళమని యూడు ప్రతి పక్షాలు ఒక సంయుక్త ప్రకటన చేశాయి. రామరాజ్య పరిషత్తు, జనసంఘం, హిందూ మహా సభల ప్రధాన కార్యదర్శులు యీ ప్రకటనపై సంతకాలు చేశారు.

"గోవా విముక్తి శాంతియుతంగా సాధించ గలమనిగాని, అంతర్జాతీయ వత్తిడికి లొలజార్ లొంగి సూచనలు కన్పిస్తున్నాయనిగాని ప్రభుత్వం ప్రతిపక్షాలకుగాని ప్రజలకుగాని ఏ విధమైన హామీలు, ఆధారాలు ఇవ్వలేకపోయింది. భారత ప్రభుత్వ వైఖరిలో వచ్చిన మార్పు గోవా పుద్యమానికి విఘాతం కలిగించింది. పైగా గోవా ప్రజలను నిరుత్సాహ పరుస్తుంది. ప్రపంచ ప్రజాభిప్రాయం గోవా పుద్యమానికి అనుకూలంగా వున్నది. ఎనిమిదేళ్ళలో ప్రభుత్వం సాధించలేని యీ అనుకూల అభిప్రాయాన్ని గోవా విమోచన సహాయక సమితి ఆరు నెలల్లో సాధించ గలిగింది. దేశంలో రకత్రిప్తి ఉత్సాహాన్ని, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన సానుభూతిని భారత ప్రభుత్వం వుపయోగించుకోలేక పోయింది. పోర్చుగీసులపై అంతర్జాతీయంగా వత్తిడి తెప్పించలేక పోయింది." అని యీ ప్రకటనలో పేర్కొన్నారు.

గోవా సత్యాగ్రహం అనిపేరు

పోలీసు సన్మానానికి మనసులో తృప్తి

వాసి, సెప్టెంబరు 20: వాసి-కామన్ రోడ్డుపై చల్లా గ్రామంవద్ద 7 గంటల సేపు తిష్ఠవేసిన తరువాతి 11 మంది కమ్యూనిస్టులు సెడిక్కడకు తిరిగి వచ్చారు. వీరిని పోలీసులు దామన్‌లో ప్రవేశించనివ్వలేదు. కోడ్డుమధ్యన ముగ్గురు నిరాయుధులైన పోలీసులు సుంచుని ముందుకు పోల్లేదని చెప్పారు. వీరు త్రివర్ణపతాకాలతో రోడ్డు చివరకు రాగానే పోలీసులు పతాకానికి వందనం చేసి తాము చెప్పవలసింది చెప్పారు.

"వాసి వల్లి భోజనంచేసి తిరిగివచ్చి తిష్ఠ వేయవచ్చు"నని జిల్లా పోలీసు సూపరింటెండెంటు హితవు చెప్పాడు.

"నేటి సత్యాగ్రహంలో మజా లేదు." అని ఒక కమ్యూనిస్టు అన్నాడు. ప్రభుత్వవైఖరి మారి, పోలీసులు గౌరవంగా ప్రవర్తించినందున యాత్రకు విరమిస్తున్నట్లు కార్యవరణకమిటి ప్రకటించింది. మారత్ పోలీసు ఉద్యోగివద్దకు ఒక సత్యాగ్రహి వెళ్లి "ఇవ్వాళ చాలా ప్రశాంతంగా జరిగింది. పోలీసులు దౌర్జన్యం చేయలేదు. మేము పట్టు బట్టనూ లేదు" అని చెప్పగా, "చాలా బాగుంది. ఇక పోలీసుల ప్రమేయం అవసరం. 'నిజమైన సత్యాగ్రహి ఎవ్వరూ యీ కోడ్డు దాటిపోరని' ఒక అట్టమీద వ్రాసి ఆ కోడ్డుమీద వుంచుతాను" అని ఆ ఉద్యోగి సమాధాన మిచ్చాడు.

ఇజ్రేల్‌లో ఈజిప్టు సైనికులు

కైరో అవీవ్, సెప్టెంబర్ 20: ప్రాణాలకు తెగించి ముందుకుపోయే ఈజిప్టు ఆత్మహత్యాదళం సైనికులు నలుగురు ఇజ్రేల్ లో పట్టుబడ్డారని ఇజ్రేల్ సైనిక కార్యాలయం పేరు ప్రకటించింది. తమను గాజా ప్రాంతపు ఈజిప్టు సైనిక కార్యాలయం కంపెనీలు బాల్టి వ్యక్తులన్నారనికూడా ఈ ప్రకటన తెలియజేసింది.

పోలీసు ఇన్‌స్పెక్టరు విజయాయి [illegible] పాయింట్ వద్ద ఆయుధాలను నడిపిస్తున్నారట.

దక్షిణాదికి గోదావరి నీరు

ఉపముఖ్యమంత్రి భావం

"సప్లయిచేసే అవకాశం ఉంది"

రాజమండ్రి, సెప్టెంబరు 19: గోదావరి నీరు తెలుగుదేశంలో పుష్కలంగా ఉపయోగించుకోగా దక్షిణాదికి సప్లయి చేయవచ్చు. ఇందునిమిత్తంకోట్టే ప్రాజెక్టుకు కావలసినపబ్బులో, వారుకూడా కొంతభాగం యిస్తారనే నా యోచన" అని ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న యీ పురపాలక సంఘం చేసిన సన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు.

తమ సంకల్పాన్ని ఆయన యింకా యిలా వివరించారు:

"ఈ ప్రాజెక్టు సమగ్రనిర్మాణమునకు 200 కోట్ల రూపాయలవుతుంది. అట్లా నేనాకాకోట చెప్పేసరికి కొన్ని పత్రికలవారు నేను దక్షిణదేశానికి నీరు తరలించాలనుకుంటున్నట్లూ, ఖర్చు ఎక్కువ చెప్పేనట్లూ వ్యాఖ్యానంచేసి నాకిష్టములేనట్లుగా చిత్రించారు."

గోదావరిలో చాల ఎక్కువభాగం నీరు సముద్రం పాలవుతున్నది. అట్లు కాకుండా ఆపి-మన తెలుగుభూములలో ఉపయోగకరమైనంత ఉపయోగించుకుంటూ-మిగిలినది దక్షిణాదికి నే నన్నమేమీలేదు. అట్టి ప్రాజక్టునిర్మాణానికి కావలసిన పెట్టుబడిలో కొంత భాగము వారు కూడ యిస్తారా అనేదే నా యోచన."

"గోదావరి ప్రాజక్టుకు రు. 200 కోట్లు అవుతుందంటే దాము కట్టుటకే గాదు. డామునకు 80 కోట్లవరకూ అవుతుంది. మిగిలినది డామువద్దనుంచి ఎన్నడూ నీటి వనర్లు ఎరుగని తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి-కృష్ణాజిల్లాలమెట్టతాలూకాలనుండి కాలువలు తివ్వుటకూ కృష్ణనుంచి పెన్నానదిలోకి కల్పుటకూ అటునుంచి దక్షిణదేశానికి కల్పుటకూ కాలువల తవ్వుటకు ఖర్చుతో అంతా మొత్తమవుతుంది. సిద్ధేశ్వరం ప్రాజక్టుకూడ అయితే కృష్ణలో అదనపు నీరేవుండదు. అదనపు నీరు అక్కడంగాగల గోదావరి నీటిని యిట్లు తెలుగుదేశంలో ఉపయోగించుకోగలిగినంత ఉపయోగించుకుని, మిగిలినది సముద్రపుపాలు చేయకుండా దక్షిణానికి సప్లయిచేసి యీ ప్రాజక్టు నిర్మాణంలో ఆర్థికంగా వారిని భాగస్వాములు కమ్మనుటలో తెలుగుదేశమునకు కంటే ప్రయోజనమున్నది."

(స్వ. వి.)

కోస్తాలో సరివితోటలు

ప్రభుత్వం తీసుకొనరాదని విజ్ఞప్తి

శ్రీకాకుళం, సెప్టెంబరు 19: "సముద్ర తీరప్రాంతంలో రైతులు పెంచుతున్న సరివి తోటలను ప్రభుత్వం తీసుకొనడం న్యాయంకాదు. కోస్తా పోరంబోకులను, అక్కడి రైతులకే మంజూరు చేసి వారిచేతనే ప్రభుత్వం తమ పథకం ప్రకారం సరివి (సరుకు, పరుగు)తోటలను అభివృద్ధిచేయించాలి" అని ఈ నెల 16 వ తేదీన శ్రీకాకుళం తాలూకా గుర్వుపేటగ్రామంలో జరిగిన రైతు సభలో తీర్మానించారు.

శ్రీకాకుళంజిల్లా రైతుకాంగ్రెసు కార్యదర్శి బి. ఎస్. రెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. పడమాపేట, పగిరెడ్డిపేట, నీలాపుపేట, చిన్నవచ్చలస మొదలైన గ్రామాల రైతులు సభకు వచ్చారు.

సముద్రతీరం పెంట ప్రభుత్వం సరివితోటలు పెంచడానికి కౌరతాలను శ్రీ రెడ్డి ఇట్లా చెప్పారు:

"గాలికి ఇసుకతిన్నెలు కొట్టుకుపోయి వందలాది ఎకరాల పొగుధూములు పూడుపుతున్నవి. ఈ తోటలు ఆ ప్రమాదాన్ని తప్పించగలవు. కోస్తా ప్రాంతి గ్రామాలకు ఈ తోటలవలన పంటపొలాలకు సప్లయి అవుతుంది. ఈవిధముగా ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అమలు జరపనున్న కార్యక్రమాలకు మీరు సహకరించాలి."

ఆతరువాత సభలో ఈ క్రిందితీర్మానం కూడా చేశారు: "పూర్వం జమీందారుగా వున్న గ్రామాలలో రైతులు భూములకుగాను పెద్ద పెద్ద మొత్తాలు నజరానాలు కల్పించారు. ఇప్పుడు ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని జిరాయితీ భూములుగా మార్చింది. కనుక అట్టి పంటి రైతులను అక్రమణ దారులుగా పరిగణించక ప్రభుత్వం ఆ భూములకు వారికి పట్టాలు ఇప్పించి రైతువారీపిస్తు నిర్ణయించాలి."

స్యూయార్క్ దూది

అక్టోబర్ వాయిదాధరలు

న్యూయార్క్, సెప్టెంబరు 20: న్యూయార్క్ కాటన్ ఎక్స్ఛేంజ్ ధరలు సేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర	82.58
నేటి ముగింపు ధర	82.78

క్రీడారంగం

పోటీలలో ఆంధ్ర యూనివర్సిటీ

మొత్తం 7 పోటీలలో పాల్గొన నిర్ణయం

వాల్తేరు, సెప్టెంబర్ 20: 1955-56 సం॥లో జరిగే అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ ఆటలపోటీలు ఏడింటిలో పాల్గొనేందుకు ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీల స్పోర్ట్స్ కమిటీ నిశ్చయించింది. ఆంధ్రా యూనివర్సిటీ పాల్గొనే భారతి యూనివర్సిటీలలో పోటీలు ఇవి—ఫుట్ బాల్, హాకీ, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, టెన్నిస్, ఎథిలిటిక్ పోటీలు.

ఈనెల 25 నుంచీ హైదరాబాదులో జరిగే భారతి యూనివర్సిటీల ఫుట్ బాల్ పోటీలకు యూనివర్సిటీ తరఫున ఈ కిందివారిని పంపటానికి తాత్కాలికంగా నిశ్చయించబడ్డది:—

బి. బాపిరాజు (కాకినాడ, యూనివర్సిటీ కాలేజీలు), కె. రంగనాయకులు (యూని), కె. లాజరస్ (యూని), బి. సత్యనారాయణ (యూని), ఆర్. వరహాలు (వైస్ కాకినాడ, మిసెస్ ఏ. వి. ఎస్. కాలేజి), ఎస్. ఎ. రసూల్ (కర్నూలు ఉస్మానియా), కె. శ్రీరాములు (కర

గుంతకల్లు పట్టణంలో పారిశుధ్యావసరం

ఇళ్ల యజమానులకు తాఖీదులు పంపమని మంత్రి ఆదేశం

కర్నూలు, సెప్టెంబర్ 20: "ఇతర మంత్రులతో సంప్రతించి, గుంతకల్లు పురపాలకసంఘం తెలియజేసిన విషయాలన్నీ సానుభూతితో పరిష్కారమయ్యేటట్లు ప్రయత్నింపగలను." అని మద్యపాన నిషేధ శాఖామంత్రి ఎ. బి. నాగేశ్వరరావుగారు ఆదివారంనాడు గుంతకల్లు పురపాలకసంఘం చేసిన పారిశుధ్యానికి సమాధానం ఇస్తూ చెప్పారు.

గుంతకల్లులో సుమారు నలభైవేల జనాభా ఉన్నా సుమారు 8 లక్షల రూపాయల వస్తున్నదనీ, ప్రభుత్వం తమకు కిచ్చిన 2 లక్షల 12 వేల రూపాయల సహాయానికి కృతజ్ఞత తెలియజేస్తున్నామనీ, పురపాలకసంఘం తమ విజ్ఞప్తిలో తెలియజేశారు.

మరో లక్షన్నర సిమెంటు చెయ్యడానికి 3 లక్షల, 30 వేల రూపాయలు సుంకాలు చెయ్యవలసిందనీ, మార్కెట్ల కోసం 4 లక్షలు సుంకాలు చెయ్యవలసిందనీ, బస్సుస్టాండుకు 60 వేలు సుంకాలు చేయించవలసిందనీ, జట్కాస్టాండుకు 20 వేలు కావాలనీ, విశ్రాంతి గృహానికి 40 వేలు కావాలనీ ఈ విజ్ఞప్తిలో విన్నవించారు. స్థానిక పోస్టుతపాలా ప్రభుత్వం తీసుకోవాలనీ, పురపాలకసంఘం సిబ్బందికి గృహనిర్మాణానికి లక్షరూపాయల అప్పు సుంకాలు చెయ్యవలసిందని కూడా ఈ విజ్ఞప్తిలో కోరారు.

సహకారశాఖామంత్రి డి. సంజీవయ్యగారు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

నాగేశ్వరరావుగారు గుంతకల్లు పట్టణం అంతా తిరిగి పరిశీలించారు.

యజమానులకు తాఖీదులు

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ సుబహ్మణ్య చౌదరి, కమిషనరు శ్రీ పుచుగంటి రామచంద్రం కొంతమంది పురపాలక సంఘ సభ్యులు మంత్రి వెంట వెళ్లారు. ఒకచోట మురికినీరు పోయే గోడ్డు విధిమధ్యగా ఉండడం చూసి అది భూమిలోకి పోయేటట్లు చర్యవలసిందని ఇంటి యజమానులు చెయ్యాలని మంత్రి కోరారు. తళాగే మరి ఒకచోట వెంట సప్పలు, మురికినీరు నిలవ ఉండడం చూసి వెంటనే ఆ యింటి యజమానులకు నోటీసు ఇవ్వవలసిందని చెప్పారు. పిమ్మట మంత్రి కసేళా పరిశీలించి అది పరిశుభ్రంగా ఉండేటట్లు చూడవలసిందని కోరారు. హరిజనవాడలో మురికి గుంటలు చూసి, ఆ రోడ్డు సిమెంటు చేయించవలసిందని చెప్పారు. నీటి రిజర్వాయరు కట్టే స్థలం పరిశీలించారు. మొత్తంమీద పట్టణం ఆరోగ్య పరిస్థితి బాగాలేదనీ ఈ విషయంలో ఇంకా శ్రద్ధవహించాలనీ అధికారులతో చెప్పారు.

కర్నూలు పేరు మార్చాలి

శ్రీకల్లూరి సుబ్బారావు అభిప్రాయం

కర్నూలు, సెప్టెంబరు 20: "కర్నూలు పేరు రాజేంద్రనగర్ గా మార్చాలి" అని కల్లూరు సుబ్బారావుగారు ఆదివారం నాడు కర్నూలు పురపాలక సంఘం చేసిన పారిశుధ్యానికి సమాధానంలో చెప్పారు. "పురపాలక సభ్యులు తమలో తాము తిగవులాడుకుంటూన్నారు. ఈ స్థితిలో మంత్రులేకాదు, మహేశ్వరుడు కూడా చెయ్యగలిగిన దేమీలేదు, ఏదైనా మంచిపని చేస్తామని వానికోసం కష్టపడుతాము. సహకరించండి అని అడుగుతే ఏమైనా మంచి జరుగుతుందికాని పోట్లాటే ముఖ్యమైన వారికి ఎవ్వరూ ప్రయోజనకరమైన సహాయం చేయలేదు. ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, పురపాలక సభ్యులు మర్యాదగా తమవిధులు నిర్వర్తించాలి" అన్నారు.

శ్రీ గొతు లచ్చన్న కార్యక్రమం

కర్నూలు, సెప్టెంబరు 20: 28 వ తేదీన గుంటూరులో ద్వితీయ పురాభివృద్ధి సంఘ సమావేశం ప్రారంభమవడానికి విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ గొతులచ్చన్న, 25 వ తేదీని కర్నూలులో నించి బయలుదేరతారు. 26 వ తేదీ సాయంత్రం నిడుబ్రోలులో ఆంధ్ర వాల్మీకి సంఘ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రారంభోత్సవం జరుపుతారు. 27 వ తేదీన కార్మిక వసతి గృహానికి అనువైన ప్రదేశాలు పరిశీలిస్తారు.

27 సాయంత్రం ఉయ్యూరులో కార్మికుల వాడ పరిశీలిస్తారు. 28 వ తేదీన బందరునించి హైదరాబాద్‌కు తిరుగుప్రయాణమౌతారు.

కలరా తగిలి 5 గురి మృతి

కర్నూలులో ప్రజారోగ్యం

కర్నూలు, సెప్టెంబరు 20: సెప్టెంబరు 14 వ తేదీ నించీ కర్నూలులో కలరాతగిలి అయిదుగురు మరణించారు. సెప్టెంబరు 14 వ తేదీ నించీ ఇప్పటి అంటువ్యాధుల ఆస్పత్రిలో సుమారు 80 మందిని చేర్చారు. ఇంతవరకు, ఇద్దరు స్త్రీలు ఇద్దరు పిల్లలు, ఒక పురుషుడు మరణించారు. ఇంకా 11 గురు చికిత్స పొందుతున్నారు. మిగిలినవారు ఆరోగ్యంగా ఉన్నారు. పురపాలక సంఘం కలరా ఇంజక్షను లిస్తున్నారు ఇంతవరకు సుమారు వెయ్యిమందికి కలరా ఇంజక్షను లిచ్చారు.

మధ్యప్రాచ్య ఒప్పందం

పర్షియా జేరదని స్పష్టీకరణ

లండన్, సెప్టెంబరు 20: టర్కీ - ఇరాక్ - పాకిస్థాన్ ఒప్పందంలో పర్షియా జేరదని టెహరాన్ రేడియో చేసిన ప్రకటనను టర్కీ శక్తికలన్నీ నేడు ప్రకటించినవి. పర్షియాకు ఆ ఒప్పందంలో జేరవలసిందన్న ఆహ్వానం కూడా రాలేదని టెహరాన్ రేడియో పేర్కొన్నది.

నర్సాపురంలో ఆంధ్రా ఆయుర్వేద మహాసభలో ఎన్నికైన నూతన అధ్యక్షుడు, కార్యదర్శులతో, విశాఖ, కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రతినిధులు: ఎడమనుండి కుడికి వాల్లవ వారు కార్యదర్శి శ్రీ మోహన్ అయిదవవారు అధ్యక్షులు శ్రీ శంకటప్పయ్య గారు.

95 మంది సభ్యులలో 70 మంది విశాలాంధ్రవాదులు

తెలంగాణా స్థితిపై ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని ఆశ

విజయవాడ, సెప్టెంబరు 20: ఆంధ్రులందరూ ఏకగ్రీవంగా విశాలాంధ్ర నిర్మాణాన్ని బాంధిస్తున్నారని హైదరాబాదు శాసనసభలో 95 మంది తెలంగాణా సభ్యులలోను 70 మంది విశాలాంధ్రకు అనుకూలురని మరువరాదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు విలేఖరులతో అన్నారు.

"రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం విశాలాంధ్ర నిర్మాణానికి అనుకూలంగా సిఫార్సుచేసినా, లేక వ్యతిరేకంగానే సిఫార్సుచేసినా విశాలాంధ్ర నిర్మాణమే ఆంధ్రుల అంతిమలక్ష్యం. హైద్రాబాదు రాష్ట్రాన్ని విధిజించి విశాలాంధ్రను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ఆరాష్ట్ర శాసన సభలోని మొత్తం 95 మంది తెలంగాణా సభ్యులలోగాను 70 మంది ఫజలాలీ సంఘానికి విజ్ఞప్తి సమర్పించారు. ఇది గమనార్హం" అని శ్రీ రాజు అన్నారు.

చదువులు క్షీణించడానికి ఉపాధ్యాయులే కారణం

విద్యాశాఖ డైరెక్టరు విమర్శ

కర్నూలు, సెప్టెంబరు 19: దేశంలో విద్యా ప్రమాణాలు క్రమంగా క్షీణించిపోవడానికి కేవలం ఉపాధ్యాయులే కారణం అని ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టరు డి. ఎస్. రెడ్డిగారు నిర్మొగమాటంగా చెప్పారు.

పరీక్ష ఫలితాలను బట్టిచూస్తే ప్రభుత్వ సహాయసంపత్తులతో నడిచే విద్యాలయాలకన్నా స్వంతంగా నిర్వహింపబడే ట్యుటోరియల్ సంస్థలే మెరుగుగా కన్పిస్తున్నవని కూడా ఆయన అన్నారు.

ఈ సాయంకాలం ప్రభుత్వ ట్రెయినింగు కళాశాలలో ఉపాధ్యాయ సమావేశంలో ప్రసంగిస్తూ, డాక్టర్ రెడ్డిగారు తాము దండుగమారి వాళ్ళంగాదని ఋజువు చేసుకొనే భాగ్యాత ఉపాధ్యాయులపై ఉన్నది. పూర్వపు ప్రతిష్ఠను తిరిగి వారు సంపాదించుకోవాలి అని సలహాయిచ్చారు.

పలుకుబడిని పోగొట్టుకున్నారు

ప్రభుత్వం ఉపాధ్యాయుల జీతాలు పెంచగలస్థితిలోలేదని, కారణం డబ్బు లేకపోవడమేనని అన్నారు, జీతాల సంగతి ఎలా ఉన్నా సంఘంలో పూర్వం తమకున్న పలుకుబడిని ప్రాబల్యాన్ని పోగొట్టుకొనడానికి ఉపాధ్యాయులే కారణంగాదా అని నా కనిపిస్తున్నది. దేశంలో విద్యాశాఖలు, పాఠశాలలకు కావలసిన ఉత్తమ సాధన సంపత్తిని లభింపచేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నవి. అయితేనేం. పుస్తకాలు, మ్యాపులు, తదితర బోధనాసామగ్రి ఉపయోగించుకొనే సాధుడు లేక బూజు పట్టి పాడైపోతున్నది! అని ఆయన చెప్పారు. (పి. టి. ఐ.)

చర్చాపరిషత్తులు

మా విలేఖరి యిలా వ్రాస్తున్నాడు: 1956 మార్చి ఆఖరులోగా ఉపాధ్యాయుల చర్చాపరిషత్తులను ఎక్కువగా జరపాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇక యీ ప్రాంతంలో ప్రధానోపాధ్యాయులను సమావేశపరచి రెండు పరిషత్తులను గోదావరి ప్రాంతంలో ప్రధానోపాధ్యాయుల చర్చాపరిషత్తు నొకదానిని యేర్పాటుచేస్తారు. ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులను యీ పరిషత్తులకు ఆహ్వానించడమవుతుంది అని డాక్టరు రెడ్డిగారు చెప్పారు.

"సెకండరీ పాఠశాలలకు తగినంత మంది బోధకులను సప్లయిచేసేందుకు మనరాష్ట్రంలో ఐదు ట్రెయినింగు కళాశాలలు కావాలి. ట్రెయినింగుకళాశాల ఉన్న నగరంలోని పాఠశాలలన్నింటిని, ఆ కళాశాల సిబ్బంది తనిఖీ చేసే యేర్పాటు ఉండాలి. ఒకరికొకరు అర్థం చేసుకొంటూ, ఒకరికొకరు తోడ్పడేట్లు యీ తనిఖీ ఉండాలి. ట్రెయినింగు కళాశాల బోధకులు, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోవున్న పాఠశాలలను అడపాదడపా దర్శించి, బోధనా పద్ధతులను, అభివృద్ధి చేసుకొనే మార్గాలు ఆయా పాఠశాలల అధ్యాపకులకు తెలియజెబుతూ ఉండాలి".

ట్రెయినింగు కళాశాల ప్రిన్సిపాల్ దీనదయాళ్ గారు డైరక్టరుకు, అతిథులకు స్వాగతం చెప్పారు. సాంకేతిక సహకారోద్యమం వారి ప్రోత్సాహంతో కళాశాలలో ఏర్పాటు చేయబడిన ఎక్స్టెన్షన్ సర్వీసు పథకం, ఆశయాలు, లక్ష్యాలు గురించి, డి. రామమూర్తిగారు నివేదిక సమర్పించారు.

కర్నూలుకళాశాల యీపథకానికి సుమారు రు 50 వేలు ఖర్చుఅవుతుందని అంచనా. అమెరికా సాంకేతిక సహాయ సంస్థ, ఫోర్డు ఫౌండేషనుసంస్థల సహాయము, భారత విద్యామంత్రిత్వశాఖవారు యీవథకాలను అన్ని ట్రెయినింగు కళాశాలల్లోను అమలు జరుపుతున్నారు.

శిక్షణపొందుతున్న ఉపాధ్యాయులకు

చుట్టుప్రక్కలఉన్న ప్రాంతాల పాఠశాలల ఉపాధ్యాయుల ఉపయోగార్థము యిది సంకల్పించబడింది. ఈ పథకంక్రింద మూడేళ్లు ట్రెయినింగు కళాశాల ఉపాధ్యాయులు వారాంతము సెలవుల్లో, చుట్టుప్రక్కల పాఠశాలలకు వెళ్లి, బోధనాక్రమంలో కొత్తపద్ధతులను, ఉపన్యాసాలద్వారా, ప్రదర్శనలద్వారా, తదితరవిధాలా ఆపాఠశాలల ఉపాధ్యాయులకు తెలియజెపుతూ ఉంటారు.

డా॥ డి. ఎస్. రెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ కె. శేషయ్యంగారి వందనాలతో సభ ముగిసింది.

తెలంగాణా స్థితిపై ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని ఆశ

హనుమంతయ్య ఇట్లా అన్నారు: "వాస్తవిక దృష్టిలోకాక స్వార్థప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను పరిశీలిస్తే కుల, ప్రాంతీయ, రాష్ట్రాభిమానాది చిక్కులు వస్తవి. అట్లా కాక వాస్తవిక దృష్టితో రెండు కర్ణాటక రాష్ట్రాలు కావాలనడం నాకు చాలా ఇష్టం. మైసూరు రాష్ట్రంలో కోటిమంది భవితవ్యం, ఇతర ప్రాంతాలలోని మరో కోటిమంది భవిష్యత్తు ఈ సమస్యపై ఆధారపడి ఉన్నదని గమనించాలి."

బళ్ళారి సమస్య తేలినదట

మైసూరు ముఖ్యమంత్రి అభిప్రాయం

బెంగుళూరు, సెప్టెంబరు 20: "తుది నిర్ణయం జరిగిపోయిన బళ్ళారివంటి సమస్యలను తిరగతోడి దేశంలో వాదోపవాదాలు, పరస్పర విద్వేషాలను ప్రేరేపించవద్దని అందుకు సంబంధించిన అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను." అని నిన్న ఒక సభలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య అన్నారు.

ఆ ప్రసంగంలో ముఖ్యమంత్రి ఇట్లా చెప్పారు: "బళ్ళారిసమస్య తుదినిర్ణయం జరిగిందని నా అభిప్రాయం. న్యాయమూర్తులు శ్రీ వాంఛూ, శ్రీ మిశ్రా ఈ సమస్యను పరిశీలించి కొన్ని తాలూకాలను మైసూరుకు ఇచ్చారు. బళ్ళారి సమస్య పరిష్కారమై పోయిందని భారతప్రభుత్వం ప్రకటించారు. ఆందోళన జరిగిందనే కారణాన ఈ సమస్యను తిరగతోడే దేదని భారతప్రధాని పార్లమెంటులో ప్రకటించారు. ఇద్దరు ప్రధాన న్యాయమూర్తులు ఈ సమస్యపై చెప్పిన తీర్పును తుదినిర్ణయంగా పరిష్కరించి, భారతప్రధాని ప్రకటనకు మనమందరం కట్టుబడి ఉండాలని కోరుతున్నాను."

వాస్తవిక దృష్టి

కర్ణాటక రాష్ట్రం విషయంలో వాస్తవిక దృష్టి నవలంబించవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను. ఇటువంటి సమస్యల సందర్భంలో పరిపాలనా సౌలభ్యానికి అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి. మైసూరు రాష్ట్రాన్ని ఇంకా విస్తరించే విషయం పెగాని, కర్ణాటక రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే విషయంగాని ఈ పరిస్థితులలో చర్చించబోను."

మార్పు అంటే ఆందోళన

"ఇప్పటికే ఈ సమస్య కారణంగా ఆశేష కావేషాలు పెరిగినవి. రాష్ట్రాల పునర్వ్యవస్థ ఏమైనా సంఘం సిఫార్సులవల్ల మైసూరు రాష్ట్రంలో మార్పులు రానున్నవనే విషయం నాకు ఆందోళన కలిగించిన మాటనిజం."

స్వార్థ ప్రయోజనాలు కూడవు

"ఐక్య కర్ణాటకానికా లేక, రెండు కర్ణాటక రాష్ట్రాలికా, దేనికి మీరు అనుకూలురన్న?" ప్రశ్నకు జవాబు చెబుతూ మైసూరు ముఖ్యమంత్రి ఈ సమస్యపై సభలో ఓటు తీసుకోగా ఐక్య కర్ణాటకానికి అనుకూలంగా కొందరూ, రెండు కర్ణాటక రాష్ట్రాలకు అనుకూలంగా మరికొందరూ ఓటు చేశారు. ఆ తరువాత శ్రీ

విద్యపై ఖర్చు సగం తగ్గింపు

ప్లానింగ్ కమిషన్ పునఃపరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: ద్వితీయ ప్రణాళికలో కేంద్ర విద్యాశాఖ కేటాయించిన రు. 1180 కోట్ల ఖర్చు అంచనాలను ప్రణాళికా సంఘం తిరస్కరించింది. తిరిగి రు. 400 కోట్లనుంచి రు. 600 కోట్ల వరకు ఖర్చు అయ్యే విధంగా సవరించి పంపిన పథకాలను పరిశీలిస్తున్నారు. ఈ విషయం లోక్ సభలో విద్యాశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ మన్ మోహన్ దాస్ తెలియజేశారు.

సవరణ చేసిన పథకం వివరాలు

సవరణచేసి పంపిన పథకంలో యీ క్రింది వివరాలు వున్నాయి. 6-11 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలబాలికలలో 100-కి 75 వంతులకు బదులు 60 వంతులకు మాత్రమే పాఠశాలల్లో ఏర్పాట్లు చేయాలి. ప్రస్తుతం వున్న ప్రాథమిక పాఠశాలల్లో 3 వంతులకు బదులు నాలుగు వంతుల పాఠశాలలను మాత్రమే ప్రాథమిక విద్యాలయాలుగా మార్చాలి. మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులై శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు రూ. 75 లకు బదులు రూ. 50 జీతం ఇవ్వాలి. శిక్షణ పొందనివారికి రు. 50 బదులు రు. 40 ఇవ్వాలి. 11-14 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలలో 100-కి 30 వంతులకి బదులు 25 వంతులకు మాత్రమే వసతిసౌకర్యం. 14-17 మధ్య వయస్సుగల పిల్లలలో 100-కి 20 వంతులకు బదులు 15 వంతులే వసతులు కలిగి ఉంటారు. 2 వేల పాఠశాలలకు బదులు వేయి పాఠశాలలను సకలార్థ సాధక పాఠశాలలుగా మార్చాలి. సహాయ కేడెట్ దళాల నిర్మాణానికి రు. 38 కోట్లకు బదులు రూ. 12 కోట్లు మాత్రం ఖర్చు చేయాలి. ఉన్నత సాంకేతిక పాఠశాలలు 500 కు బదులు 400 కాలకొల్పాలి. వసతి గృహాల నిర్మాణ ఖర్చు తగ్గించివేయాలి.

విధానంలో మార్పుచేయ సంకల్పం

విద్యా ప్రవీణుల సిఫార్సుల ననుసరించి విద్యా విధానాన్ని మార్పు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదని శ్రీ దాసు చెప్పారు.

దేశంలో వ్యాపార రంగంలో 802 మంది అమెరికన్లు, విద్యా కేంద్రాలలో 207 మంది, మత ప్రచార కార్యకలాపాలలో 1578 మంది అమెరికన్లు వున్నారని విదేశీయశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్, నేడు లోక్ సభలో శ్రీ ఇబ్రహీంకు తెలియజేశారు. మత ప్రచారకులకు అనుమతి ఇచ్చేముందు దేశక్షేమం దృష్టిలో వుంచుకుంటున్నామన్నారు.

మిరియాలపై ఎగుమతి పన్ను తొలగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: మిరియాలపై ఎగుమతి పన్ను వెంటనే తొలగిస్తూ భారత ప్రభుత్వం ప్రకటన చేశారు. ఎగుమతి పన్నులు పునర్విమర్శించే విధానాన్ననుసరించి మిరియాలపై ఎగుమతి పన్ను వెంటనే తొలగించి వెయ్యబడిందని భారత ఆర్థికశాఖ ప్రకటించింది.

'శంకర్స్ వీక్లీ' బాలల పోటీలు

డా॥ రాధాకృష్ణన్‌చే బహుమతులప్రదానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: శంకర్స్ వీక్లీ నిర్వహించిన అంతర్జాతీయ బాలల చిత్రలేఖన, వ్యాస, కథా, గేయ, రచనల పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ బహుమతులు పంచిపెట్టారు. వివిధ దేశాల బాల బాలికల తీరపున ఆయా దేశాల రాయబారులు బహుమతులు స్వీకరించారు.

కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, ప్రధాని శ్రీ నెహ్రూ, తదితరులు చాలామంది యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనేకమంది బాల బాలికలు రంగురంగుల దుస్తులు ధరించి ముందువరుసన కూర్చున్నారు. జాతీయ క్రీడామందిరంలో యీ కార్యక్రమం జరిగింది. శ్రీమతి లక్ష్మీ విజయన్ స్వాగతమిచ్చారు. 86 దేశాల పతాకాలు ఒకదాని నరసన మరొకటి రెపరెప లాడాయి.

చిత్రలేఖనంలో రాష్ట్రపతి స్వర్ణ పతకం 15 సంవత్సరాల జపానీస్ బాలిక నోకోమత్సుజాకికి లభించింది. పద్యరచనలో ఉపరాష్ట్రపతి స్వర్ణ పతకం 18 సంవత్సరాల కెనడా బాలిక మేరీ జాకోబర్‌కు లభించింది.

ఇక శ్రీ నెహ్రూ పేరుతో పుష్కల 21 పతకాలలోను భారతదేశానికి 10, కెనడా, అమెరికాలకు చెరి రెండు, లభించాయి. పతకాలతోపాటు శ్రీ నెహ్రూ తరపున గెలుపొందిన వారందరికీ పూలమాలలుకూడా ఇచ్చారు.

ఉపరాష్ట్రపతి ప్రసంగిస్తూ కళలు, చిత్రలేఖనం, నృత్యం, పిటిల్లో పిల్లలకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఇటువంటి పోటీలు తరచు నిర్వహించడం బాంధనీయమని చెప్పారు.

నృత్య, గాన, ప్రదర్శనలతో కార్యక్రమం ముగిసింది.

ఆంధ్ర రాజకీయ మహాసభ

శ్రీ నెహ్రూ చే ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 20: డిసెంబరు ఆఖరువారంలో గుంటూరులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రాజుగారు ఈ విషయం చెబుతూ ఇట్లా అన్నారు: "ప్రధాని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసురాజకీయ మహాసభ సందర్భంలో ఆంధ్రకు వచ్చినప్పుడు నాగార్జున సాగరానికి శంకుస్థాపన జరుపుతారు. పశ్చిమకృష్ణా కాంగ్రెసు సంఘంతిప్పు మిగతా జిల్లా కాంగ్రెసు సంఘాలన్నీ సూచించినవి కనుక బహుశా ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారే యీ రాజకీయ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

కాంగ్రెసు రాజకీయ మహాసభ సన్నాహాల విషయం తుదినిర్ణయం చేసేనిమిత్తం ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశాన్ని అక్టోబరు 6 వ తేదీన ఏర్పాటు చేశారు. నీటితీరువను ఎక్కువ చెయ్యలన్న ఆంధ్రప్రభుత్వ ఆలోచన, వ్యవసాయ ఋణాలపై మారిటోరియం ప్రకటించడం, ఇతోధికంగా కాంగ్రెసు సభ్యులను చేర్పించడం మొదలయిన విషయాలను ఆ సమావేశంలో చర్చిస్తారు. "కాంగ్రెసు సందేశం" అనే వారపత్రికను ప్రారంభించే విషయంకూడా నిర్ణయిస్తారు.

వినోబాజీ పర్యటన

ఆంధ్రలో ఆచార్య వినోబా భావే భూదానయాత్రను సఫలం చెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నవనీ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో సరిహద్దు ప్రాంతమైన శ్రీకాకుళంజిల్లా బత్తిలి గ్రామంలో అక్టోబరు 2 వ తేదీన ఆచార్యవినోబాకు తాను స్వాగతం చెబుతానని సత్యనారాయణరాజుగారు అన్నారు. రాత్రి శ్రీ సత్యనారాయణరాజు కర్నూలు వెళ్లారు.

బల్గేరియా సాయుధ బలాల తగ్గింపు

లండన్, సెప్టెంబరు 20: డిసెంబరు 31 నాటికి బల్గేరియా తన సాయుధ బలాల్లో 18 వేల మందిని తగ్గించుకుంటుందని బల్గేరియా అధికారవార్తా సంస్థ నేడు వెల్లడించింది.

తాను 640 వేల బలగాన్ని తగ్గించుకొనబోతున్నట్లు రష్యా ఆగస్టు 18 న ప్రకటించిన తరవాత చెకోస్లవేకియా 34 వేలనూ, రుమేనియా 40 వేలనూ, పోలెండ్ 47 వేలనూ, అల్బేనియా 9 వేలనూ, హంగరీ 20 వేలనూ తగ్గించుకుంటున్నట్లు ప్రకటించినవి.

అంతర్జాతీయ సంబంధాలు కొంత మెరుగయినందువల్ల ఈ చర్య తీసుకున్నట్లు బల్గేరియా ప్రకటన వివరించింది.

నీవి నవీన రాజనులోపల అనుభవం!
"డ్రాలీ మస్క్ సబ్బు, సువాసన గలది,
డ్రాలీ టాల్కం ఉత్సాహం విస్తుంది"
పి. ఆర్. సులోచన.

ఆంధ్రసేల్స్ ఏజెంట్లు: మెసర్స్. పి. ఆర్. ప్రేజ్ అండ్ సన్స్, విజయవాడ.

మీ శిరోజములలోని ఆ ఆకర్షణీయమైన ఉంగరాలను బాగుగా ఉంచుకొనండి

టామ్‌కో సుగంధిత కొబ్బరి తలనూనె దాల తేలికైనది. అయినాకూడ మీ శిరోజములను రేగిపోకుండా ఉంచి సహజమైన ఉంగరాలను బాగుగా ఉంచుతుంది. రమ్యమైన మల్లె, గులాబి మరియు లవండర్ పూల పరిమళములలో మీ యిష్టమైన దానిని ఎంచుకొనండి.

భారతదేశములో 25 ఏళ్లగా అందరికీ ప్రియమైన తలనూనె మీ శిరోజములను వారమునకు శ్రీకపారి టామ్‌కో కొబ్బరినూనె షాంపూతో తడుపుకొనండి. ఇది మీ శిరోజములను మెత్తగా మరియు సహజముగ ఉంగరములు తిరిగి ఉంచుటకు సహకరించును.

టామ్‌కో సుగంధిత కొబ్బరి తలనూనె మరియు షాంపూ.

TATA PRODUCT

అంతకంతకు అధికంగా గిరాకీ

INDIAN CABLE

PARAMITE
పారమైట్
రబ్బర్ ఇన్సులేటెడ్ కేబిల్సు

ఇండియన్, బ్రిటిష్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ల ప్రకారం 30 సంవత్సరాలుగా భారత ప్రభుత్వమునకు సప్లయి చేసు, బడుతున్నది.

ఇండియాలో 1923 లో ప్రారంభించినది.

ఇండియన్ కేబిల్ కంపెనీ లిమిటెడ్
9, హేస్ స్ట్రీట్, కలకత్తా — ఫ్యాక్టరీ: తాతానగర్
బ్రాంచీలు: మద్రాసు — కోయంబత్తూరు

సెల్లింగ్ ఏజంట్లు: గిల్లండర్స్ అర్బుత్‌నాట్ అండ్ కో లిమిటెడ్
బొంబాయి — న్యూఢిల్లీ — కాన్పూర్

గంటల పంచాంగం

శ్రీమన్మథనామ సం॥ నిజభాద్రపద శు॥ పక్షి 1955- శం॥ సెప్టెంబరు 22 గురువారం శు॥ పక్షి 17-17 అనూ 15-89 వర్జ్యం 21. 59 ల 28-46 వు.

శు॥ సప్తమి సెప్టెంబరు 23 శుక్రవారం శు॥ సప్తమి 19-58 జ్యేష్ఠ 18-44 వర్జ్యం రా॥8-46 ల 5-34 వు.

ఆంధ్రపత్రిక

ఒక లేయని దొంగనరించిన
కరకర ఉత్రియను కన సువంబున కగి ఆ
కొడుకుకు కనిపేయుటనికి
కరాయుటను కరమదర-వధనుంగెల్లన్
(మహాభారతము)

శ్రీ మన్మథ సం॥ నిజభాద్ర॥ శు॥ పక్షి
గురువారం

మద్రాస్ ముఖ్యమంత్రి హెచ్చరిక

దక్షిణావథం చిన్న చిన్న రాష్ట్రాలుగా ఏర్పడి పోయినా అన్ని రాష్ట్రాలూ కలిసి వ్యవహరించకపోతే దాక్షిణాత్యుల మాటలకు చెల్లుబడి వుండదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ రాజమహేంద్రవరపురపాలక సంఘం సన్మాన సభానికి సమాధాన మిస్తూ హెచ్చరించారు. ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి, ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్లు శ్రీ నాడార్ అభిప్రాయాలతో ఏకీభవించారు. దక్షిణావథ రాష్ట్రాలన్నీ ఏకప్రాంతంగా వ్యవహరించక తప్పదని వారుకులందరూ ఉద్ఘాటించారు.

దక్షిణాది రాష్ట్రాలు అన్నీ ఏకరాష్ట్రంగా, ఏకప్రాంతంగా వ్యవహరించాలంటే ముందు ఆ రాష్ట్రాలమధ్యవున్న స్వల్ప విభేదాలు అన్నీ పరిష్కారమై పోవాలి. ఆంధ్ర, కర్నాటక, కేరళ, తమిళ రాష్ట్రాల సరిహద్దుల విషయంలో ఏర్పడి వున్న వివాదాలను పరిష్కరించుకోని, ఇకముందు అవిధమైన వివాదాలు ఉత్పన్నం కాకుండా చూచుకోవాలి. తిరువాన్కూరు కొచిన్‌లోని తమిళ ప్రాంతాల భవిష్యత్తు ఒక క్లిష్టసమస్యగా పరిణమించింది. అలాగే తమిళనాడులోని తెలుగు ప్రాంతాల సమస్య, ఆంధ్రలోని తమిళ ప్రాంతాల సమస్య, మైసూరులోని ఆంధ్రప్రాంతాల సమస్య తీవ్రమౌతున్నవి.

ఎన్నికలకల్లాను విభజించడంలోనే సరిపుచ్చకుండా కాబోయే ప్రభుత్వం, ఆంధ్ర, కర్నాటక, కేరళ రాష్ట్రాల సఖ్యతకు శాశ్వతీయ పాలీసీ ప్రతిబంధకాలను కల్పించి ఖర్చుపెట్టే ప్రతిలాగే హైదరాబాదు నిజాం, ఆ తీలంగాణా ప్రాంతాన్ని ఖర్చులను కలిపి రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ఆలోచనచేసి ఆంధ్రుల ఐక్యమత్యానికి విఘాతం కల్పించింది, ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులను గురించి నిన్న మా న్యూఢిల్లీ విలేఖరి పంపిన వివరాలవల్ల దక్షిణావథాన్ని సమర్థవంతం చేయడానికి ఔత్తరాహులు కృతనిశ్చయులై వున్నట్లు కనుపడుతున్నది.

ఫజల్ అలీ కమిషన్ నివేదిక ప్రస్తుతానికి అంగీకారయోగ్యం కాకపోతే వుండివచ్చును. జాతి ఐక్యమత్యాన్ని, దేశ ఏకత్వాన్ని ప్రాణప్రదంగా భావిస్తున్న ఈ నివేదిక తీరని ఆశాభంగాన్ని కలిగిస్తున్నది. కమిషన్ నివేదికను పార్లమెంటు ప్రస్తుతం ప్రభుత్వం గాని త్వరపడి ఖర్చుపెట్టే ప్రతిలాగే కమిషన్ సిఫార్సులపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడం చాలా అవసరం, ఈ సిఫార్సులు ఒక సూత్రాన్ని అనుసరించి గాని, ఒక సిద్ధాంతంపై ఆధారపడిగాని తయారు కాలేదని హైద్రాబాదు, హిమాచల్ ప్రదేశ్‌లకు సంబంధించిన విభిన్న ప్రతిపాదనలు స్పష్టం చేస్తున్నవి. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు క్రిందటి నాలుగైదు దశాబ్దాలుగా ఆందోళన చేస్తున్న వారిపై వగసాధించుకొనుటకేంద్ర ప్రభుత్వ అభిమతం గాదని విశ్వసిస్తున్నాము. ఇప్పటికే దక్షిణాది సంక్షేమ రాహులపై అవసమ్మకం, అవిశ్వాసం ప్రబలంగా వున్నది. ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులు యధాతథంగా అమలు జరిగితే భారతదేశం నాలుగు ప్రాంతాలుగా విభాగమైపోవడంతప్పదు. తమిళ, కేరళ రాష్ట్రాలతో దక్షిణ ప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటుచేయమని కొందరు పార్లమెంటు సభ్యులు ఆఖరు క్షణంలో ఫజల్ అలీ కమిషన్‌కు విజ్ఞప్తిచేశారు. అయినా దక్షిణావథ రాష్ట్రం ఏర్పడే అవకాశం వున్నట్లు కన్పించదు.

ఈ పరిణామాలన్నింటి దృష్ట్యా దక్షిణ ప్రాంత ప్రజలందరూ ఐకమత్యంతో వ్యవహరించడం ఆత్మరక్షణకే అత్యావశ్యకమైనట్లు కన్పిస్తున్నది. ఈ ఐకమత్యాన్ని సాధించడానికి ఆంధ్ర, కర్నాటక, తమిళ, కేరళ రాష్ట్రాలు ఏకమండలంగా ఏర్పడవలసివుంటుంది. మాతృభాషను బట్టి వివిధ రాష్ట్రాల వారి మధ్య విచక్షణ చూపడం ముందు అంతరించాలి. ప్రతి రాష్ట్రంలోనూ మిగతామూడు రాష్ట్రాలవారికి ఆ రాష్ట్ర ప్రజలతో సమానంగా విద్యాభ్యాసానికి, ఉద్యోగ సంపాదనకు, వ్యాపారాభివృద్ధికి అవకాశాలుండాలి.

ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులు వెలువడి పార్లమెంటులో విచారణకు రావడానికి ముందే దక్షిణావథానికి చెందిన నాలుగు రాష్ట్రాల ప్రధాన మంత్రులు, హైద్రాబాద్ ప్రధానమంత్రి సమావేశమై అందరికీ సంబంధించిన సమస్యలను చర్చించుకోవలసి వుంటుంది. ప్రధాన విషయాలపై సంప్రతింపులకు ఒక స్థాయిసంఘాన్ని ఏర్పరచుకోవడం కూడా అవసరం కావచ్చును.

ఇటీవల మైసూరు ముఖ్యమంత్రి ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల మధ్య సుహృద్భావాన్ని, సఖ్యతను పెంపొందించుకోవడానికి రెండు భాషలకు ఒకే లిపిని రూపొందించడం గురించి పరిశోధన జరగాలని సూచించారు. ఇది ఆచరణ సాధ్యమైన సూచనే. ఈ విధంగానే దక్షిణావథ రాష్ట్రాల మధ్య సామరస్యాన్ని, సఖ్యతను పెంపొందించడానికి గల మార్గాలను, అవకాశాలను శీఘ్రంగా పరిశీలించడం అవసరం. దేశ సంస్కృతి చరిత్రలో, సంస్కృతి పరిరక్షణలో దక్షిణావథానిదే అగ్రస్థానం. తిరిగి ఆ స్థానాన్ని సంపాదించుకోవడానికి కృషిచేయాలి.

27 న జమున్నాకు రాష్ట్రపతి రాక

జమ్మూ, సెప్టెంబరు 20: భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఈ నెల 27 వ తేదీ సాయంత్రం యిక్కడికి వస్తున్నారు. రాష్ట్రపతి కాశ్మీరురాష్ట్రానికి రావడం యిది మూడవసారి. ముఖ్యమంత్రి బక్షీగులాం మహమ్మద్ వధాన



రవ్యక్తులు అందరిమాదిరి ఈ రెడ్ గార్డ్సు కూడా దార్శ్యం లేక, తూలిపోతూ వున్నారు. రాత్రిళ్లు పెట్టి పర్వం దోచేవారు. దారిపోయేవారి సందర్శీ రివాల్వర్లు చూపి భయపుపించిన వాళ్లందర్నీ అమాంతం ముద్దుపెట్టుకునేవారు. లేదూ తప్పతాగినస్థితిలో ఎక్కిళ్లతో ఎదుర్కొని వచ్చినవారందరూ ఆస్థితిలో వాళ్లకి వాళ్లే కొత్తగా ప్రవర్తించారు. అప్పటి వారిస్థితి అదే. అయితే మానవాళి ఏ పరిస్థితికైనా పర్దుకొని, ఒదిగివుంటుంది. విప్లవం పూర్తి అయిన తర్వాత ఈ అసహజమైన, వికృతమైన చర్యలన్నీ సర్వసామాన్యమైనవిగా చలామణికావడానికి ఎంతో కాలం పట్టలేదు. ఎంతో వ్యవధి అవసరం లేకపోయింది. ఈ భీభత్సం, ఈ గందరగోళం అంతా సర్వసామాన్యమైపోయినది. అయినా ప్రజలకు ఏది సహజం, ఏది అసహజం, ఏది సాధారణం ఏది అసాధారణం అని మీ మాంస చేయడానికి వ్యవధి కూడా లేదు. ఇంతకంటే ప్రాణప్రదమైన వ్యవహారంలో, తిండికోసం దెబ్బలాటలో, నిమగ్నులైపోయినారు. 'పగలు బ్రతకడం ఎలాగ? రాత్రికి కడుపు నింపుకొని పడుకోవడం ఎలాగ?' అన్నదే ఆనాడు రాస్తావ్ ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలు. తాత్విక విచారణకు అవకాశం, వ్యవధి లేదు.

కూరగాయలకు, మాంసం కొనుక్కు తమ సామాన్లను మార్చుకోవడంలోనే పావెల్ నొవికోవ్, ఫీయొడోర్ రోజులకు రోజులు గడిపారు. తల్లి, ఇతర చిన్న పిల్లలు ఇంటిపనులు చేస్తూ వుండేవారు. పనిగట్టి ఈ కరువుకాటకాల రాస్తావ్‌ను వదిలి తనవారింటికి వెళ్లిపోయింది. రాస్తావ్ పరిస్థితులతో పోలిస్తే ఆ వూరు స్వర్గలోకం అనే చెప్పాలి.

వచ్చేది శీతకాలం. తిండిసమస్య తీవ్రమౌతుంది. తన పెద్దకొడుకును తీసుకొని కొంత సామాన్లో చాటుగా పల్లెలకు పోయి రైతుల్నుంచి ఆహార ధాన్యాలు, కూరగాయలు తెచ్చుకోవాలని పావెల్ ఆలోచనచేశాడు. రైతులకు బాగా అవసరమయ్యేసామాను అంతా ఏరి ప్రయాణానికి సిద్ధమౌతూవుండగా ఒక విషాదసంఘటన జరిగింది. పావెల్ ప్లాన్లు అన్నీ తారుమారైపోయినవి. ఫీయొడోర్ దొడ్లో నిలబడి మార్యుష్కిని అదేపనిగా చూస్తున్నాడు. అలసిపోయి నవ్వలేక మందహాసం చేస్తున్న ఉదయభానుడ్ని చూస్తున్నాడు. అప్పుడు నలుగురు రెడ్ గార్డ్స్ సుర్రాలమీద పహరాలో పలికి వచ్చి ఫీయొడోర్ ముందు అగారు. "ఇదేనా ఇంజనీరు పావెల్ నొవికోవ్ ఇల్లు" అని అడిగారు.

"అవును."

"ఇంట్లో వార్నందర్నీ బయటికి పిలు. వాళ్లతో కాస్త మాట్లాడాలి."

ఫీయొడోర్ ఇంట్లోకి పరుగెత్తాడు. నిమిషంలో భయభ్రాంతులైవున్న నొవికోవ్ కుటుంబం యావత్తూ బయటికివచ్చారు.

"సిటిజన్ నొవికోవ్! నీఇంటికీ, నీ ఆస్తికి అంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ వ్యవహారాన్నంతా దూస్తున్న రాస్తావ్ విప్లవ సంఘం జారీచేసిన శ్రీముఖం ఇదిగో చదువుతున్నాను వినండి."

నొవికోవ్ కుటుంబం నిర్ఘాంతపోయి వెల్తిగా, ఆతని మాటలు అర్థం తెలియనట్లు అతని ముఖంలోకి చూస్తున్నారు. ఇంతలో దళాధిపతి తన కోటుజేబులో నుంచి ఒక కాగితంతీసి చదవడం ప్రారంభించాడు:

"రాస్తావ్ పట్టణ సైనిక విప్లవసంఘం ప్రత్యేక ఉత్తరువును అనుసరించి విప్లవావసరాలకుగాను పావెల్ నొవికోవ్ (ఇంజనీరు) ఇంటిని స్వాధీనంచేసుకోవడమైంది. ఇంతటితో ఆఇంట్లోని చర, స్థిర ఆస్తియావత్తు పాటకవర్గ ప్రభుత్వఆస్తిగా పరిగణింపబడుతుంది. ఈ ఆస్తిని అన్యాక్రాంతంచేయడానికి ఎలాటి ప్రయత్నం జరిగినా విచారణలేకుండా మరణదండన విధింపబడుతుంది."

"సిటిజన్ నొవికోవ్‌కు యిద్దరుకొలమారివాడనిగాని, ఇతరులను పీడించుకుతిన్నవాడని గాని సైనిక విప్లవ సంఘం భావించడంలేదు. కాని బూర్జువాసంస్కృతితో గొడవలోపడిపోయిన మేధావిగా భావిస్తున్నది. అందువల్ల అతన్ని అరెస్టుచేయడంలేదు. అతను, అతని కుటుంబంలో వయస్సుగలవారందరూ విప్లవసంఘ నిర్ణయాలప్రకారం కాయకష్టంచేయడానికి వెళ్లవలసి వుంటుంది.

"ఈ ఆజ్ఞాన్ని తిరుగుబాటులేకుండా అమలు జరపాల్సివుంది. ఇందుకు భిన్నంగా జరిగితే మరణశిక్ష. ఇట్లు సైనిక విప్లవసంఘఅధ్యక్షుడు. నికోలాయ్ చుబరోవ్." పావెల్ నొవికోవ్ పాలిపోయి వణికిపోతున్నాడు. పొట్లంతాతిమ్మిరెక్కి బండబారిపోయింది. మృత్యువును చూచినట్లే అయింది. ఇంతకాలం తమ సర్వస్వాన్నీ ధారపోసి ఎందుకోసరమైతే కష్టపడ్డాడో అదంతా తుఱుంలో తుడిచిపెట్టుకుపోతున్నదనే భావం తనకు వికృతంగానూ అసంబద్ధంగానూ కన్పించింది. అందువల్ల అతనికి భయం కలగలేదు. సర్వం శాశ్వతం అనే భావంతో అతను నీళ్లుగారిపోయినాడు.

పావెల్ నొవికోవ్ తెప్పరిల్లుకొని "అయితే మేం ఆ గొడ్లసావిట్లో వుండి వచ్చునా?" అని అడిగాడు.

ఆ ఎర్రగార్డులు ఒకరి ముఖం ఒకరు చూచుకున్నారు. "నిక్షేపంగా వుండండి. ఆ విషయం ఇందులో ఏమీలేదు." అని ఎంతో బాధ్యతాన్ని చూపినట్లు ప్రకటించాడు. "మీ రేషన్ కార్డులు, పనిముట్లు తెచ్చుకోవేందుకు రేపు వుదయం విప్లవ సంఘం కార్యాలయానికి వెళ్ళాలి, మర్చిపోకండి సుమా! రేపే మీరు పని ప్రారంభించాలి. కందకాలు తవ్వాల్సి వుంది."

ఉన్నట్లుండి ఫియొడోర్ తల్లి ఇంట్లోకి పరుగుతీసింది. సుర్రంమీదనే వున్న వాయకుడు కంచీతీసి "ఎక్కడికి పోతున్నావు! ఆగు ముసలిముండా" అని అరిచాడు. పక్కనున్న రెడ్ గార్డు సుర్రం దిగి వెంట పరిగెత్తసాగాడు. అయితే అప్పటికే ఆ ముసిల్దీ ఇంట్లోనుంచి వచ్చేసింది, ఒక బిగ్రహం పట్టుకొని. "మీకు తెవుళ్ళో సమ్మకంలేదు. ఈ విగ్రహంతోమీకు అవసరం ఏమీ వుండదు" అంటూ పశువుల కొట్టాంలోకి పరిగెత్తింది.

దళాధిపతి బుజాలు ఎగరేసి "తీసుకో. ఇష్టమైతే ముద్దెట్టుకో, బహుమతిగా ఇచ్చినా మా కవసరంలేదు."

రెడ్ గార్డు అంతా వికటాట్టహాసం చేశారు.

"పద, ఇప్పటికింతే అనుకుంటాను. మళ్లీ ఉత్తర్వులు వచ్చేవరకూ, అమీనోవ్! నువ్వు ఇక్కడే వుండు. ఈ కూలీలు రాత్రి పనికి ఇల కర్చుకు చాలమంచా కావలసిన పక్క గుడ్డలు అవి ఇవ్వు. ఇచ్చినవాటికి రసీదు తీసుకో. తెల్సిందా, మర్చిపోకు" అన్నాడు దళాధిపతి.

నొవికోవ్ కుటుంబం యావత్తూ వుదయమే సైనిక విప్లవ సంఘం కార్యాలయానికి వెళ్లారు. కార్యాలయం ఆవరణ అంతా క్రిక్కిరిసి వుంది. పట్నంలోని వాళ్లందరూ రేషనింగ్ కార్డులకు, పనిముట్లకు వచ్చారు. రెడ్ గార్డు వీళ్ళందర్నీ క్యూలోనిల్చోపెట్టారు. ఒకడు వరసగా పేర్లు పిలుస్తున్నాడు.

నొవికోవ్ వంతువచ్చింది. అతనికి రేషనుకార్డులు ఇచ్చారు. అయిదుగురి లోనూ ముగ్గురికి మాత్రమే పని ముట్లు ఇచ్చారు. రెండవ కొడుకునికోలాయ్, ఆఖరి పిల్ల వోల్గాలకు పనికి వయస్సు చాలదని వారిని పంపించి వేశారు.

"వరసగా నిలవండి" అని సేనాపతి కేకవేశాడు.

తడుస్తుకుంటూ అంతా కాలువ వరసల్లో నిలబడ్డారు. రెడ్ గార్డు తన్నీ, తుపాకీ మడిమలతో తోసి, మొత్తందాదా వరసలు చేశారు. ఈ గుంపులో అన్ని రకాల వాళ్ళున్నారు, లాయర్లు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, వ్యాపారస్థులు, ప్రభుత్వోద్యోగులు...వాళ్లు ఎంత నిస్సహాయులుగా వున్నారంటే వాళ్ళని చూస్తే ఏడుపువస్తుంది, నవ్వొస్తుంది. ఎర్రగార్డు వాళ్లని చూచి చెక్కిరించారు. వళ్లు జారికొన్నారు. ఎంతగా అవమానించాలో అంతగా అవమానించారు.

"పద! ఇంతవరకు పీతులు వాల్చుకొని సుఖంగా కాలక్షేపంచేస్తూ వచ్చారు. ఇప్పుడు కాస్త పని చేయాలి. చేయబోతున్నారు." అన్నాడు సేనాపతి.

రెడ్ గార్డ్స్ నవ్వులు, చమత్కారాలు ఒక్కసారిగా ఆగిపోయినవి. అంతా లైనుగా నిలబడి గేటువైపు తిరిగారు. ఇంతలో ముగ్గురు సుర్రాలెక్కి లోపలికివచ్చారు, అందులో ఒకరుతోలు కోటువేసుకున్నాడు, అతనే విప్లవంలో విజయాన్ని సాధించినందుకు రాస్తావ్ ప్రజలను అభినందిస్తూ వుపన్యాసం అనుకూలంలేదు. అతను మధ్యనిలబడ్డాడు. మిగతా ఇద్దరూ అతనికి అటుఇటు నిలబడ్డారు. వాళ్లు సుర్రాలు దిగలేదు. ఎగుడుదిగుడుగావున్న ఈ కాలువ వరసల్ని ఎగాదిగా చూచి మందహాసంచేశాడు. ముసిముసివవ్వులు నవ్వాడు. కుడివైపున వున్న కామ్రేడ్ చెవులో ఏదో చెప్పాడు. అతను వెంటనే ముందుకువచ్చి "కార్మికదళాలూ! సరిగా నిలబడండి" అన్నాడు. అంతా నిశ్శబ్దం. "సైనిక విప్లవ సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ చుబరోవ్ ఉపన్యాసం వినండి" అని చెప్పాడు.

"ఓహో! ఇతనా చుబరోవ్! ఆస్తులను స్వాధీనంచేసుకొని విచారణ లేకుండా మనుషుల్ని కాల్చిపారేసేఅధికారంగలవాడేయితనా?" అనుకున్నాడు ఫీయొడోర్ నొవికోవ్

అంతా నిశ్శబ్దంగావుంది. ఆ నిశ్శబ్ద మృత్యుసూచకంగావుంది. ఆతోలు చొక్కా వేసుకున్న కామ్రేడ్ అందర్ని కలియచూచాడు. సుర్రం కళ్లాలను పట్టుకున్నా అతనివేళ్లు ఉన్నట్లుండి కొంచెంగా సుంజాతున్నట్లున్నవి. ఎండకు ఎండి, వానకుతడిసిన, కమిలి, చిలికివున్న ఆతని ముఖంలో మనోనిశ్చయం, సుండెదిటవు ప్రస్ఫుటంగా గోచరిస్తున్నవి. "ఆతడు సైనికదళానికి చెందినవాడై వుండాలి. బహుశః కోశాధికారి వాడై వుండాలి" అనుకున్నాడు ఫీయొడోర్.

చుబరోవ్ సుర్రం చెవులు నిక్కపెట్టి, పక్కనున్న ఆడుసుర్రాన్ని తేరిపార చూచి ఒక్కసారి సకిలించింది.

"మేధావులైన పొడులారా! రక్షణమార్గాల నిర్మాణానికి విప్లవం మిమ్మల్ని సమీకరించింది. రాస్తావ్ నగరంచుట్టూ మీరు కందకాలు త్రవ్వాలి. పళ్ళు దగ్గరపెట్టుకొని బాగా పనిచేయండి! పాలుమారకండి! గతంలో మీరు తెగతిని కొవ్వెక్కి ఉన్నారు. మేతమెక్కి ఉన్నారు. మరేం భయంలేదు. మీలో జతించి ఉన్న ఆ అవినేకాన్ని, అజ్ఞానాన్ని నిముషంలో వెళ్ళగొట్టేస్తాం. సరిగ్గా పనిచేయకపోయిన వారికి పస్తే.

"అతి తెలివికి వెళ్లకండి! మీ మేధావు లున్నారే-మీకు వాసుడంటే ఇష్టం. మూబోల్షివిక్కులున్నారే, మేం మీకు యెంతమాత్రంసరిపడము. నోటికి కళ్లాలువేసుకొని, మూతికి చిక్కాలు పెట్టుకొని పనిచేయండి. అలా చేయరను కోండి. మీ శిరచ్ఛేదంతోపాటు జీవచ్ఛేదం కూడా చేయవలసివస్తుంది" అని హెచ్చరించి మొఖంఅంతా కోరుచేసుకొని వికటాట్టహాసం చేశాడు. ఈ వికటాట్టహాసంతో అక్కడచేరిన "కాబ్వివున్న మేధావుల" కాళ్లు, చేతులు చల్లబడి ఊరుకున్నవి. కుడిచేతిలో కమీ తీసుకున్నాడు. కమ్మిచివర నీళం నుండు ఉంది. ఆ కమ్మితో కార్మికదళాన్ని పెదిరించాడు.

"పని ఎగరేసే ఆలోచనగాని, ఈ పట్నంనుంచి పారిపోదామనే ఆలోచనగాని మనస్సులోకి రానివ్వకండి. నాకు తెలుసు. మీలో చాలామంది ఇక్కడ్నుంచి పుడాయించి, ఆ పక్క వున్నారే, ఆ కాకేడిన్-వాడితోకి కింద చేరాలనుకుంటున్నారు. మీరు ఎక్కడికీ పోలేరు సుమా! ఈవూరు దాటి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నవాళ్లను అక్కడక్కడే కాల్చి పారేయమని ఉత్తరువులు నేనే స్వయంగా ఇచ్చాను. ఇక ఇప్పుడు-పనికి పదండి. ఒక్క క్షణం కూడా వృథా కావడానికి లేదు. మీ పనిని నేనే స్వయంగా అజ్మాయిషీ చేస్తాను."

చుబరోవ్ ప్రసంగం పూర్తిఅయింది. ఉపన్యాసం చిన్నదే. అయినా అందరి మనస్సుల్లోనూ నాటుకుపోయింది. అందరి గుండెలు జారిపోయినవి. అక్కడ చేరిన రాస్తావ్ పౌరు లందరూ తమ స్థితిని తెలుసుకున్నారు. తమకు హక్కులు లేవని గ్రహించారు. రక్షణ లేదని గుర్తించారు. "నాకు మరణ దండన విధించారు" అనే ప్రతి ఒక్కరూ అనుకున్నారు. మనుషులు వేరు. వారి ప్రవృత్తులు వేరు. అయినా ఆ క్షణంలో అందరి భావాలూ ఒకవిధంగా వున్నవి. ఈ రక్షవర్గ పాలకుల నిజాబాలకు పారకార్మికదళం ముందుకు సాగింది. దక్షిణంగా వున్నా ఉజయటికి నడిచారు కాళ్లు తడ్చుకుంటూ, వంచినతలల ఎత్తకుండా, నోరు విప్పకుండా, పెదవి కదల్చకుండా.

అప్పటికే అక్కడ కందకాల మొదటివరస త్రవ్వకం జరుగుతూవుంది. ఇలాంటివారే ఒక వెయ్యిమంది అక్కడ పనిచేస్తున్నారు. అశ్వారూఢులై వున్న రెడ్ గార్డ్స్ అజ్మాయిషీ చేస్తున్నారు.

ఈ కొత్తగావచ్చిన దళం ఈ కందకాలనుదాటి ఒకమైలు ముందుకు వెళ్లారు. అక్కడ గోతులుతీయడం ప్రారంభించారు. ఈ కందకాల అవతలగా మెల్లకుమెల్లకు దాన్ నదీతీరందాకా మల్లెతీగలువేసివున్నవి. రాస్తావ్ చుట్టూ ఈ విధంగా అనేకరకుణ్రేణులను ఈ విధంగా నిర్మించాలని అధికారులు నిశ్చయించినట్లు కన్పిస్తుంది.

పావెల్, ఫియొడోర్ బాగా కష్టపడిపనిచేశారు. ఫియొడోర్ తల్లి మాత్రం ఉశ్వాస నిశ్వాసలకు మధ్య మధ్య తరచు ఆగుతూవచ్చింది.

పని అయింది. దస్తర్ వేశారు. ఎవరిళ్లకు వారు వెళ్ళవచ్చు అనుకున్నారు అందరూ. కాని బారులుతీరి అంతా అలాగే నిలబడ్డారు. వారిని అలా ఎందుకు నిలబెట్టారో ఎవరూ చెప్పలేదు. గాలి విసురుగా వీస్తున్నది. కారుమబ్బులు క్రమ్మివున్నవి. అలసి, సొలసి వేళాడుతూ నిలబడ్డవారి తలలను స్పృశిస్తున్నవి మేఘాలు.

చివరికి ముగ్గురు అశ్వారూఢులైన సైనికులు ముందుకువచ్చారు. వీరు ముగ్గురూ కొత్తవారుకాదు. విప్లవసంఘ అధ్యక్షుడు చుబరోవ్, అతని అంగరక్షకులు.

చుబరోవ్ సుర్రం ఎందుకో మహా ఆరాటపడుతున్నది. చుబరోవ్ మాత్రం చాలా హుషారుగా వున్నాడు. "మేధావుల్లారా! బాగా పనిచేశారా? మధ్యమధ్య ఎముకల పటుత్వం చూచుకోవడం మంచిదికదా. వైద్యులుకూడా చెప్తారుకదా....." అంటూ హుషారుగా బొమ్మలు ముడివేసి "ఇదిగో వీరు ముగ్గురూ పది అడుగులు ముందుకు రండి" అని పేర్లు చదివాడు: "కొమరోవ్ పాయ్ర్ట్రెవ్; లెవెజేవ్ నికిత్; రూడన్ జుపూర్;"

ముగ్గురు మనుషులు లెఖ్ఖపెట్టుకుంటూ అడుగులు వేస్తున్నారు. పది అడుగు పడేసరికి 'ఆగండి' అన్న కేక విన్పించింది.

ఆగారు. ప్రతిమల్లాగా నిలబడ్డారు. వీలవనివారిలాగానే వెల్చివనవారికి విషయం బోధపడలేదు. చుబరోవ్ మొదటిమనిషి పేరు తిరిగి "కొమరోవ్! నీ అసలు పేరేమిటి?" అని అడిగాడు.

అంతా నిశ్శబ్దంగా వుంది. ఎక్కడో డాన్‌నదిలోవున్న స్టీమరుహూర్ నీలగా వినిపించింది.

భయకంపితుడై గద్గదస్వరంతో "అసలుపేరు అంటే మీ భావంఏమిటి?" అని అడిగి "నా పేరు కొమరోవ్! నేను కొమరోవ్ నే" అన్నాడు.

"అబద్ధం చెప్తున్నావు! నీ పేరు నికొలాయ్ వాసిల్‌ట్సివ్ - లెఫ్‌టెనెంట్ కలదల్ వాసిల్‌ట్సివ్! ఈ విషయంలో నువ్వు ఏం చెప్తావు?"

"అది నిజంకాదు! ఎంతమాత్రం నిజంకాదు. నా పేరు కొమరోవ్."

"సోర్యయ్యి! కెరిపోతా!" అనే పోలికకలతో ఆవరణంతా కూర్మిగిపోయింది." "మృత్యుగహ్వార ముందు నిలబడి అబద్ధం చెప్పడం నేర్చుకోకు. అందువల్ల నీ కేమీ లాభం లేదు.

చుబరోవ్ ముఖం కందగడ్డలా అయిపోయింది! "మీలో ముగ్గురు పైనిశోద్యోగుల్ని పట్టివేశాం. ఈ ప్రజాశత్రువుల్ని ఇక్కడికక్కడే కాల్చివేస్తాం." అని ఈ కార్మికదళాలవైపు తిరిగి గొంతుబొంగురు పోయేటంతగా అరిచాడు.

ఈ మాటలు వెంటనే బోధపడలేదు. అర్థం అయ్యేసరికి అంతమందినీ శ్మశానాలై పోయినారు. ఎక్కడో ఒక స్త్రీ దీర్ఘనిట్టూర్పువిడిచింది. అందరికీ స్పష్టంగా విన్పించింది! ఈమాటలు పనిచేసినవని చుబరోవ్ సంతుష్టాంగచిత్తుడై ప్రసంగం పూర్తిచేశాడు: "ఆజ్ఞకి చెందినపశువులు మీలో చాలా వున్నవి. అనుమానం ఏమీలేదు. సకాలంలో నే ఆ పశువుల్ని పట్టివేసి మెడలువిరిచి వేస్తాం."

చుబరోవ్ అంగరక్షకులలో ఒకడుసుర్రాన్ని అదిలించుకుంటూ హడావిడిగావచ్చి చెవిలో ఏదో ఊదాడు. అవసరంలేదన్నట్టు తల ఆడించి అందరికీ వినిపించేటట్లు చుబరోవ్ సమాధానం చెప్పాడు: "కాల్చివేయడానికి కొండకమువల్లో తీసుకువెళ్లి ఖర్చులేదు. ఇక్కడికక్కడే కాల్చివేయవచ్చు. మిగతా మేధావులకు ఇది చక్కనిపాఠంగా వుంటుంది. మనం మన శత్రువుల విషయంలో మర్యాదల్ని, లాంఛనాలను పాటించం అని వారికి తెలిసివస్తుంది కూడా వుంచిది."

ఫీయొడోర్ మరణదండన విధింపబడి చావ సిద్ధంగా వున్న ఆ ముగ్గుర్నీ అదేపనిగా, రెప్పవాల్చకుండా చూస్తున్నాడు. మరోకటి చూడలేకపోతున్నాడు. ఆ ముగ్గురు అచేతనంగానే దగ్గరగా ఆనుకుని నిలబడ్డారు.

హఠాత్తుగా కొమరోవ్ పరుగుతీసి చుబరోవ్ సుర్రం దగ్గరికి వెళ్లి కాళ్ళపైబడి ప్రార్థనాపూర్వకంగా చేతులు పైకెత్తి ఉద్రేకంగా దబదబా కొట్లాడేశాడు. "నన్ను చంపకండి. దయదల్చండి. నోరూ నోటూలో భార్యా పిల్లలున్నారు. నన్ను చంపకండి. నా పిల్లల్ని చూసి నన్ను దయతలచండి." అని మొత్తుకున్నాడు. అతని ఆర్తనాదంలో ఆశలేదు. విధి బలీయమైనదని, మృత్యువు అనివార్యమని అతను గ్రహించాడని అతని కంఠస్వరమే చెప్పివేసింది.

కాళ్లపైబడి మొత్తుకుంటున్న ఆ నిరాశ్రయుణ్ణి చూచి చుబరోవ్ మొఖం ముక్కలవడి పోయింది. ఆ మొద్దు వేళ్ళతో తీసులో పిస్టోలుపెట్టివున్న సంచీ మూత పూడదీస్తూ "లే! దొంగ కుదర్చోవ్" అని అరిచాడు.

ఇంతలో చావనున్న మరొకడు పరగెత్తి వచ్చి కొమరోవ్‌ను లేవదీయడానికి ప్రయత్నిస్తూ "నిన్నగేటు కొమరోవ్ లే" అని మందలించాడు. కొమరోవ్ విదిలించుకొని వెళ్లి పణుకుతూవున్న వేళ్ళతో చుబరోవ్ బూట్సులు పట్టుకున్నాడు. చుబరోవ్ కాలు జాడించి ఒక తన్ను తన్నాడు. కొమరోవ్ కింద పడిపోయినాడు. చుబరోవ్ క్రిందపడిపోయినా ఆ దౌర్భాగ్యుని ముఖంలోకి అలా తీక్షణంగా చూస్తూ రివాల్వర్ తీశాడు. రివాల్వర్ చూచేసరికి కొమరోవ్ పెదవులు వంక తిరిగి పోయినవి. వణికి పోతున్నవి.

"వద్దనికి! ఊరుకో ఊరుకో నాకు.....లేదు." అని రోదన స్వరంతో

కొమరోవ్ ముఖంలోకి గురి చూశాడు చుబరోవ్.

"అ...అ...ఆ రోవ్ ఎ..."అంటూ ఒక్కసారి కెవ్వు తున్నాడు కొమరోవ్.

రివాల్వర్ ప్రేలింది. చుబరోవ్ చేతులో రివాల్వర్ ఎలా ఎగిరిందీ ఫీయొడోర్ కళ్లారా చూచాడు. మూలుగుడు విల్చిపోయింది.

ఫీయొడోర్‌కు లోగం వచ్చినట్లనిపించింది. పక్కనున్న తండ్రిని చూస్తున్నాడు. తండ్రిని అదుముకున్నాడు.

"ఏం చేస్తున్నారు? వాళ్లేం చేస్తున్నారు" అని ఫీయొడోర్ తండ్రి పక్క అడుగుతున్నాడు.

ఉత్తరక్షణంలో కొమరోవ్ శవం చుబరోవ్ సుర్రం చక్కని కాళ్ల వద్ద పడి వుండడం చూచాడు ఫీయొడోర్.

"ఈ పట్లను ఇక్కడ్నించి తీసివేయండి. మిగతా ఇద్దర్నీ ఆ కొండల్లో తీసుకుపోయి కాల్చి అవతల పారేయండి" అన్న మాటలు ఎవరో బోలు గొంతుతో ఎక్కడ్నించో చెప్తున్నటు విన్పించింది. "పేటికి ప్రదర్శన ముగిసింది!" అన్న ఆఖరు మాటలూ అదే స్థా

ఎన్నికలచట్టం సవరణ బిల్లుపై పరిశీలన

పార్టీలు పెట్టే ఖర్చు అభ్యర్థుల ఖర్చులో చేరదని సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: 1950, 1951 సంవత్సరాల ప్రజా ప్రాతినిధ్య చట్టాల సవరణకు ప్రతిపాదించబడిన బిల్లులను పార్లమెంటు పరిశీలన సంఘానికి నివేదించాలని న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ హెచ్. వి. పటాస్కర్ లోక్‌సభలో ప్రతిపాదించారు. పరిశీలన సంఘం వచ్చే నవంబర్ 80 వ తేదీ నాటికి తమ నివేదికను సమర్పించాలని విజ్ఞప్తి చేయబడింది.

శ్రీ పటాస్కర్ ఈవిధంగా వివరించారు, "1950 సంవత్సరపు చట్టంలో ప్రతిపాదించిన మార్పులు అభిప్రాయ భేదాలకు దారితీసినవి కావు. కొత్త పోటర్ జాబితాలను తయారుచేసేటందులు పాత జాబితాల్లో అవసరమయిన సవరణలు చేసి, అనవసర ఖర్చులను తొలగించేందుకు ఈ సవరణను ఉద్దేశించారు.

1951 చట్టానికి ప్రతిపాదించబడ్డ సవరణలు రెండు రకాలవి-(1) ఎన్నికలు జరిగే విషయమై అధికారరీత్యా చేయవలసిన ప్రకటనలను గురించి (2) అభ్యర్థి తన ప్రణాళికలను కాగితాలు చేయటం, వాటిని సరిచూడటం వగైరాలను గురించి (3) ఎన్నికల ఖర్చులకు, వాటి లెక్కలను కాగితాలు చేయటానికి సంబంధించిన నియమాలు మార్పులను గురించి (4) ఎన్నికల కాగితాలు, నిరాకరణ ట్రిబ్యూనల్‌లు, ఎన్నికల్లో అవినీతికర ప్రవర్తన మొదలైన అంశాలకు సంబంధించిన నియమాలు.

ఆంధ్ర, పెప్సూ, తిరుకొచ్చి రాష్ట్రాల శాసన సభలు మినహా, ఇతర రాష్ట్ర శాసన సభల, లోక్ సభ కాలపరిమితులు 1957 సంవత్సరం మొదటి అర్ధభాగంలో చేయ వలసి వస్తే దీన్లో మార్పు తీసుకోవలసి వస్తుంది. పిలుపునందిన వెంటనే ఈ ఎన్నికలన్నిటిని ఒకేసారి జరపటంవల్ల ఖర్చు తగ్గుతుంది. వాటిని విడివిడిగా జరిపించేందుకు ఈ బిల్లు వీలు కలిగిస్తుంది.

అభ్యర్థుల ప్రచారానికి పార్టీలు పెట్టే ఖర్చు

ఈ బిల్లులో ముఖ్యమైన ప్రతిపాదన ఏమిటంటే పార్టీ సంస్థలు ఎన్నికల ప్రచారానికి పెట్టే ఖర్చులో ఏ అభ్యర్థికి కేటాయించిన ఖర్చు పెట్టిందీ లెక్కలు తేల్చటం కష్టం కనుక, అభ్యర్థుల వ్యక్తిగత ఖర్చులో పార్టీలు పెట్టిన ఖర్చులను చేర్చకూడదని ఇందులో ప్రతిపాదించబడింది. ఈ సవరణలన్నీ ఎన్నికల కమిషన్ సిఫార్సుల ననుసరించే ప్రతిపాదిం బడుతున్నవి."

బ్రిటన్‌లో ఎన్నికలచట్టాలు చాలా కక్కుచ అనీ, భారతదేశంలో మాత్రం కిందటి ఎన్నికలదాకా 888 చట్టాలు రచ్చిపడినవి శ్రీ పటాస్కర్ తెలియజేశారు. 1950 జూలైదరకూ ఎన్నికల ట్రిబ్యూనల్ కిందట 16 అతుల యాచనలు దాఖలయినవని అయన చెల్లడించారు.

ఇతరఅంశాల పరిశీలన

ఈ బిల్లులో ప్రతిపాదించిన అంశాలతోగా, వాటికి సంబంధించిన తదితర అంశాలనుకూడా పరిశీలించే అధికారం పరిశీలన సంఘానికి ఉండాలని శ్రీ ఎన్. కె. పటాస్కర్ ఒక ప్రతిపాదన చేశారు. పండిత శాస్త్రార్థాన్ భార్గవ దీనిని సమర్థించారు.

ఎన్నికల చట్టాలను సవరించేటప్పుడు ఖనిజులకు అనుకూల పరిస్థితులు ఏర్పడకుండా జాగ్రత్తతీసుకోవాలని శ్రీమతి రేణుకా రాయ్ ప్రకటించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారానికి ఖర్చుపెట్టే మొత్తాలను అభ్యర్థుల ఖర్చుకింద జేర్చకపోవటం కష్టం కనుక, అభ్యర్థుల వ్యక్తిగత ఖర్చులో పార్టీలు పెట్టిన ఖర్చులను చేర్చకూడదని అనడం సరియైనదే అవసరమయితే పార్టీలు వీటి అభ్యర్థులమీదనూ, వీటి పార్టీల మీదనూ ఆధిక్యతకలిగే అవకాశం ఇచ్చి నటవుతుందని అయన విమర్శించారు.

రేడియోపై ఎన్నికల కమిషన్ ఆధ్వర్యం ఉండాలి

అధికారంలోఉన్న పార్టీ ప్రభుత్వ సాధనాలను ఎన్నికల ప్రచారంకోసం ఉపయోగించుకోకుండా రేడియోనన్నది ప్రచారానికి చాలా బలవత్తర మయిన సాధనం. కిందటి ఎన్నికల్లో ప్రభుత్వపక్షం ఒక్కటే రేడియోను తన ప్రచారానికి వినియోగించుకున్నది. ఈ ఎన్నికల్లోనయినా రేడియోను ఎన్నికల కమిషను ఆధ్వర్యంకింద ఉంచి, అన్నిపార్టీలకూ సమానావకాశాలు ఉండేట్లు చేయాలి అని శ్రీమతి రేణు చక్రవర్తి హెచ్చరించారు.

శ్రీ హెచ్. వి. కామత్ మాట్లాడుతూ ఆ గ్రంథాలు తమ అధికారపరిధిలో ఎన్నికల వ్యవహారాలకు అనుమతించరాదని అన్నారు. అధికారపరిధిలో వాళ్లు ప్రచారానికి వెళ్లటంవల్ల ప్రభుత్వ వ్యవస్థ చేతి తమకు అనుకూలంగా పని చేయించుకుంటారని దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుందని శ్రీ కామత్ అన్నారు. బ్రిటన్, అమెరికాలలో వలె మన దేశంలోకూడా అలిండియా రేడియోను అన్నిపార్టీలూ ఎన్నికల సమయంలో ఉపయోగించుకునే అవకాశం ఉండాలని అన్నారు.

సభ రేపటికి వాయిదాపడ్డది.

రహస్యపుఎన్నికపద్ధతి అనుసరణీయం

విజయవాడ ప్రజాపార్టీ తీర్మానం

విజయవాడ, సెప్టెం 19: రాష్ట్రపురపాలకసంఘాల ఎన్నికలలో రహస్యపు ఎన్నికల పద్ధతి తొలగించడం నుంచిదికాదనీ, ప్రతి నిధులకు ప్రత్యేకంగా గుర్తులు, ప్రత్యేకపు కాలిటీ పెట్టెలు ఏర్పాటుచెయ్యాలనీ కోరుతూ నిన్న పట్టణ ప్రజాపార్టీ కార్యక్రమం తీర్మానించింది. శ్రీ కొన్నెటి విశ్వనాథం సమావేశానికి అధ్యక్షతవహించారు. పురపాలకసంఘాల గడువు ముగిసేలోగా 8 నెలల ముందుగానీ, తరవాతగానీ ఎన్నికలు జరిపేలాగ ప్రభుత్వం ఒకచట్టం ప్రతిపాదించవలనీ, ఈ చట్టంవల్ల ప్రజలలో అనేక మంది అభిప్రాయభేదాలకలవనీ, కనుక ప్రభుత్వం ఈ చట్టం ఉపసంహరించుకోవాలనీ ప్రభుత్వాన్ని అర్థించారు.

విజయవాడ పట్టణ ప్రజాపార్టీ కార్యవర్గానికి యీ క్రిందివారు ఎన్నికయినారు. అధ్యక్షులు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డా॥ టి. వి. యస్. చలపతిరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి.

జాతీయ ట్రేడ్ యూనియన్

ఆహ్వానసంఘం

అనకాపల్లి, సెప్టెంబరు 19: జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్ర రాష్ట్రసభకు అక్టోబరు 9 వ తేదీన విజయవాడలో జరపాలని ఎలూరులో నిన్న ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించారు.

సమావేశానికి కార్మికుల సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. తన రాష్ట్రసంఘానికి అనుబంధమైన కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, తదితర కార్మిక నాయకులు సభకు వచ్చారు.

ఇంతవరకూ ఈ సంఘానికి అనుబంధ సంఘాలుగా చేరిన వాటి చేర్పును సహాయ కార్యదర్శి వి. వి. సుబ్బారావుగారు తగిపారు. ఈ సంఘంలో అనుబంధ సంఘాలను చేర్చుకునే గడువు ఈనెల 25 వ తేదీ ముగించాలని నిర్ణయించారు.

విజయవాడలో జరగనున్న ఆంధ్ర రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభకు ఆహ్వానసంఘాన్ని ఏర్పాటుచేశారు. అధ్యక్షుడు శ్రీ రాంపిళ్ళసయ్యద్ అప్పలస్వామి, కార్యదర్శి శ్రీ ఆర్. వి. వరసింహారావు కోశాధికారి శ్రీ కొప్పుల సత్యనారాయణ, విజయవాడ కాపురస్తులు అయిన కాసనసభ్యులందరూ ఈ ఆహ్వానసంఘానికి ఉపాధ్యక్షులు. స్థానిక కార్మిక నాయకులు ఇందులో సభ్యులు.

కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి జనాబ్ అబీదాలీఖుర్ భాయ్ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆంధ్ర కార్మికమంత్రి గౌతు లచ్చన్నగారు సభకు వస్తారు. జాతీయ ట్రేడ్ యూనియను కాంగ్రెసు అధ్యక్షుడు కార్యదర్శులు శ్రీ జి. డి. అంబేకర్, శ్రీ వి. వి. త్రిపాఠీగారలనూ, డాక్టరు (శ్రీమతి) మైత్రేయీబోస్ (బెంగాల్), శ్రీ ఎం. జయయ్యగారలనూ ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియను కాంగ్రెసు మహాసభకు ఆహ్వానించారు.

విశాఖలో గోష్ఠి

విశాఖపట్టణంలో అక్టోబరు 7, 8, 9 తేదీలలో జరిగే కార్మిక విషయికగోష్ఠికి ప్రతినిధులను పంపించవలసిందిగా అనుబంధసంఘాలను కోరారు.

ఈతాత్కాలికసంఘమూ, ఆహ్వానసంఘమూ విజయవాడలో ఈనెల 27 వ తేదీన సమావేశమవుతాయి. కార్మిక మంత్రి గౌతు లచ్చన్నగారు సభలో ప్రసంగిస్తారు.

ధేబర్ పడవలో విపత్సర్పం

భువనేశ్వర్, సెప్టెంబరు 20: కటక్ జిల్లాలో వరదబాధితుల పరిస్థితి పరిశీలించడానికి హంసావతి దాటుతూండగా కాంగ్రెసు అధ్యక్షురాలి పడవలో ఒక సర్పం కనిపించింది. కాంగ్రెసు కార్యదర్శి శ్రీమన్నారాయణ ఆ సర్పాన్ని తరిమివేశారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

సిండికేట్ ప్రథమ సమావేశం

తిరుపతి, సెప్టెంబరు 20: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేట్ ప్రథమ సమావేశం సెప్టెంబరు 17 న జరిగింది. ఉపాధ్యక్షుడు. ఎస్. గోవిందరాజులు నాయుడుగారు అధ్యక్షత వహించారు. మొత్తం 18 గురు సభ్యులకూ 10 మంది వచ్చారు.

విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసినప్పటినుంచీ జరిగిన ముఖ్య సంఘటనలను ఈ సమావేశంలో సభ్యులకు తెలియచేశామని ఎస్. గోవిందరాజులు నాయుడుగారు పత్రికా విలేఖరులకు చెప్పారు.

ప్రభుత్వం నియమించిన భాషల పరిశీలక సంఘం ప్రశ్నావళికి సిండికేట్ ఏమి జవాబులు పంపించిందని ప్రశ్నించగా దాదాపు మద్రాసు విశ్వవిద్యాలయం ప్రకటించిన అభిప్రాయాలధోరణిలోనే సమాధానాలు పంపించిందని చెప్పారు. మూడు సంవత్సరాల డిగ్రీకోర్సు ఏర్పాటుకు, విశ్వవిద్యాలయ విద్యాభ్యాసానికి ముందు ఒక సంవత్సరం విద్యార్థులు సెకండరీ పాఠశాలల్లోనే చదివేవదనుల విషయంలో ఇతర విశ్వవిద్యాలయాల పద్ధతినే అవలంబించటానికి సుముఖంగా ఉన్నట్లు అయన చెప్పారు.

పి. డబ్ల్యు. డి. సామర్థ్యం

వైద్యకళాశాల ప్రిన్సిపాల్ ప్రశంస

గుంటూరు, సెప్టెంబరు 20: అనకాపల్లి గడువులోగా వైద్యకళాశాల శాలురకు భవనాలను నిర్మించడగిలిగినందుకు, పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ల పాటుధ్యాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జగన్నాథరెడ్డిగారు ప్రశంసించారు. విద్యుద్ధక్తికళాశాల చీఫ్ ఇంజనీర్ వి. ఆర్. పాపయ్యగారు, కాంతయ్యగారు చేసిన కృషిని అభినందించారు.

డా॥ జగన్నాథరెడ్డిగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, కళాశాల, ఆస్పత్రి అభివృద్ధిగురించి యీ విషయాలు తెలియచేశారు. ఇక్కడ వైద్యకళాశాల అభివృద్ధితోపాటు, జనరల్ ఆస్పత్రి అభివృద్ధికికూడా తగినచర్యలు తీసుకోబడినవి. ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలో భవనాలనిమిత్తం 49 లక్షల 80 వేలు కేటాయించడమైంది. ప్రస్తుతానికి ఈ భవనాలు, ఆస్పత్రిసమీపంలోనున్న స్థలపరిశీలన విషయంలో అధికారులు కొన్ని యిబ్బందులు తొలగించవలసి రావడంచేత ఆలస్యమైంది. కళాశాల రెవెన్యూ అధికారులు చేసిన కృషిఫలితంగా స్థలం సేకరించబడింది. 1955 జూన్ లో ఆస్పత్రి భవనానిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. బయటికోసగల చిన్న శాస్త్రభవనం, పరిపాలనా కార్యాలయ భవనం క్లినికల్ లెక్చర్ థియేటర్, ఎక్స్‌రే భవనపు స్తరణ, మొదలైనవన్నీ నిర్మాణ దశలోనున్నవి. కళాశాల, ఆస్పత్రి భవనాలన్ని 1956 సంవత్సరంలో పూర్తి కాగలవు. ఈ భవనాలన్ని పూర్తి అయినతర్వాత, 100 మంది విద్యార్థులను చేర్చుకొనుటకు వీలవుతుంది. ఇదిగాక, పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణ పరిశోధనలూకూడా అభివృద్ధి చేయవచ్చు.

గుంటూరు జనరల్ ఆస్పత్రి, వైద్యకళాశాల అభివృద్ధికి చాలాడబ్బు ఖర్చు పెడుతున్నారు. కొన్ని సత్ఫలితాలు ఉత్పన్నమయి, పట్టుదల ఫలితంగా, అచిరకాలంలోనే, యీ వైద్యసంస్థ, ఆంధ్రదేశంలోనే గాదు, యావద్భారతదేశంలో, ప్రఖ్యాతి సంపాదించాలని నా ఆకాంక్ష."

లావోస్ రాజుకు నెహ్రూ హామీ

1వ పేజీ తరువాయి

దానికి కృషిచేసేందుకు సంసిద్ధమని నెహ్రూ అన్నారు.

కోపరేటివ్ పాలసీ అమలుకు అవకాశాలు, లాభాలు ఉత్పత్తి పెరగడం, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. ఎస్.

'మీరుగ్రామాలకుపోతారా మేము పంపించాలా?'

డాక్టర్లకు మంత్రిప్రశ్న

విద్యార్థినులకు కొన్ని స్థానాలు కేటాయించడం నిరుపయోగమవుతున్నదని విమర్శ

గుంటూరు, సెప్టెంబరు 20: "మీ అంతట మీరు మర్యాదగా గ్రామాలకు వెళ్ళి ప్రజలకు వైద్యం చేస్తారా? లేకపోతే ప్రభుత్వం బలవంతం చేసి మీ చేత అట్లా చేయించాలా?" ఈ ప్రశ్నను రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకటరావు నిన్న గుంటూరు వైద్యకళాశాల 'పాథోలజీ బ్లాక్' ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహించి, డాక్టర్లను అడిగారు.

"ఇది నేనుమూటిగా వేస్తున్న ప్రశ్న, రెండుఅర్థాలులేని ప్రశ్న. మీరుగ్రామాలకు పోనంటారు. అప్పుడు ఆయుర్వేదం, హోమియోపతీలను మేము గట్టిగా ప్రోత్సహించవలసి వుంటుంది. అవి మిమ్మల్ని ఆక్రమించివేస్తాయి", అని హెచ్చరించారు.

ఆడపిల్లలకు ఎక్కువ స్థానాలు ఎందుకు?

"ముఖ్యంగా ఈ కళాశాలలలో చదువుతున్న ఆడపిల్లలు పల్లెలకుపోనిరాకపోతున్నారు. అందువల్ల వారికి ఎక్కువ స్థానాలు కేటాయించడం అనవసరం అనికూడా అనిపిస్తోంది. నేను విషయాన్ని దాయకుండా మాట్లాడుతున్నాను. గ్రామాల్లో ప్రజలు మాకు వైద్యంపరిగా జరగడంలేదో అంటున్నారు. వారి మాటలను, కోర్కెలను మేము చెవిని పెట్టించుకోకతప్పదు", అనికూడా శ్రీ వెంకట్రావు వైద్యం చదువుతున్న, చదువుకున్న వారిని హెచ్చరించారు.

ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కూడా వచ్చారు. రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరు మేజర్ కె. ఎస్. రావు ముఖ్యమంత్రికి, ఆరోగ్యమంత్రికి స్వాగతం చెప్పారు. ఈ స్వాగతం చెబుతూ ఆంధ్రరాష్ట్రానికి సుష్ఠుగా వైద్యసేవ జరగాలంటే ఇంకా 700 మంది డాక్టర్లు అనేక 7 వందలమందివర్సులు, 1500మంది మంత్రసానులు కావలసివస్తారని, ప్రస్తుతం పనిచేస్తున్న 8 వేలమందిడాక్టర్లలోనూ 2 వేలమంది వార్ధక్యంచేత, అస్వస్థతవల్ల ఈ రెండు కారణాలతోను, కొంతమంది వృత్తి మానుకోవాలనుకున్నందువల్ల, ఇబ్బంది ఏర్పడుతోందని చెప్పారు. పోతే ఇక వైద్య కళాశాలల్లో తయారవుతున్న విద్యార్థులు రాష్ట్రావసరాలకు తగినంత మంది వుంటున్నారా అని ఆలోచిస్తే, సాలుకు 150, 175 మంది కావలసివస్తూ వుండగా ఒక్కొక్క కళాశాలలో 50 మంది మాత్రమే తయారవుతున్నారని, అందువల్ల ఎక్కువ మంది వైద్యవిద్య నభ్యసించేటట్లు కళాశాలలను పెంచాలని, గుంటూరు కళాశాలనేగాక, విశాఖపట్నం కళాశాలను గూడా పెంచితే నేగాని రాష్ట్రం అవసరాలు తీరవని ఆయన విశదం చేశారు.

రెండో పంచవర్ష ప్రణాళికలో గ్రామసీమలకు వైద్య సౌకర్యాలు చేకూర్చే విషయమై ఎక్కువ శ్రద్ధ చూపించబోతున్నారు. అందునిమిత్తమే ప్రాథమిక వైద్య కేంద్రాల పథకం తయారయింది. వీటిల్లో పనిఎట్లా జరుగుతోందో చూడకానిగాని, వీటిని జాతీయ విస్తరణ కార్యక్రమాలపాలలో భాగాలుగా చేర్చారు. ఇది అంతా జరిగి మూడోపంచవర్ష ప్రణాళిక దినాలు వచ్చేవాటికి 247 కేంద్రాలు ఏర్పాటుకావలసి వుంటుంది. ప్రస్తుతం రెండోప్రణాళిక క్రింద 145 ప్రాథమిక ప్రయోగ కేంద్రాలు స్థాపించాలని ఆలోచిస్తున్నారు. వీటికి అనుబంధంగా తోడుగా తాలూకా కేంద్రాలలో సెకండరీ కేంద్రాలు స్థాపిస్తారు. అని ఆయన తెలియజెప్పారు.

చాలాకొద్ది ఆసుపత్రులు

రాష్ట్రంలోవున్న ఆసుపత్రుల సంగతి మాట్లాడుతూ మేజర్ రావు, మనకు వున్న మంచి ఆసుపత్రులు చాలా కొద్ది మాత్రంగానే వున్నాయని, కాకినాడ, ఏలూరు, కర్నూలు మొదలైన ప్రదేశాలలో వున్న ఈ కొద్ది ఆసుపత్రులనుగూడా ఇంకా ఎంతో బాగుచేయవలసిన అవసరం వున్నదని, ఇదంతా జరగాలంటే వైద్య పరీక్ష లిచ్చిన విద్యార్థులు ఎక్కువగా కావలసి వస్తారని అన్నారు. ఇందుకు రాష్ట్రంలో ఇంకో రెండు కళాశాలలను పెట్టాలి, రెండు లేకపోతే విధిగా ఇంకొకటైనా స్థాపించాలి. దీని స్థాపనం మొదటి ప్రణాళిక ముగియకముందే జరగాలి. లేకపోతే రెండో ప్రణాళిక కాలంలో జరగవలసిన పనికి అభావంతటస్థమౌతుంది. నాటు వైద్యులు పైకివస్తారు. అందువల్ల రాష్ట్రంలో రెండో ప్రణాళిక కాలంలోనో, అంతకుముందుగానో ఎక్కువగా కళాశాలలను, రాష్ట్రంలో స్థాపించాలి. ఆ కళాశాలలకు 850 మంచాలకు తక్కువలేని ఆస్పత్రులను ఏర్పరచాలి." రాష్ట్రం ఆవసరాలకు పోపత్తికంగా వివరించారు.

ఉత్సవాలకు మదరాసు ఆరోగ్యమంత్రి శ్రీ ఏ. బి. షెట్టి, డాక్టరు ఎం. వి. కృష్ణారావు, డాక్టరు పి. అరుణాచలం, డా॥ ఎం. వి. రమణమూర్తి, డా॥ బి. నారాయణ్, డా॥ ఎస్. గోవిందరాజులు, డా॥ పి. కె. ప్రసాద్, ఇంకా ఇతరులు సందేశాలు పంపారు. వాటిని వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥ పి. సీతారామయ్య చదివారు. ఆంధ్ర విద్యుత్ మంత్రి శ్రీ గౌతులచ్చన్నగూడా, ఈ సభ జయప్రదంగా జరుగుతుందని ఆశిస్తూ ఒక సందేశాన్ని పంపించారు. ప్రిన్సిపాలు డా॥ డి. జగన్నాథరెడ్డి ఈ కళాశాల పెరుగుదల అభివృద్ధులనుగురించి ఒక నివేదికను చదివారు.

శ్రీ కళా వెంకటరావు (ఆరోగ్య మంత్రి) మాట్లాడుతూ, వైద్యవిద్యాభ్యాసం డబ్బుఖర్చుతో కూడుకొన్నదనీ, అందువల్ల భారతదేశం వంటి దేశాలు రాష్ట్రాలు సంగతివచ్చినప్పుడు వైద్యప్రణాళికల పథకరచనలో దేశం, రాష్ట్రం అవసరాలనుగూర్చుగాక, ఆ అవసరాలను సమకూర్చుకోవడానికి మన తాహతు ఎంతోగూడా, విచారించుకోవడం అవసరం అని తెలియజేశారు.

డబ్బుతక్కువ, కోర్కెలు పెద్దవి, పన్నులుకట్టరు

ప్రజలకు ఎటువంటి సౌకర్యాన్ని సమకూర్చాలన్నా, ప్రభుత్వం తమకు వస్తున్న ఆదాయంలోంచే ఖర్చుపెట్టి సమకూర్చవలసివున్నది. ఇక మన బడ్జెట్టు చూస్తే అది పట్టే లోటుబడ్జెట్టు. ఈ సంవత్సరం 8½ కోటు లోటు తేలింది. 1956 నాటికి ఈ లోటు 4½ కోట్లు అవుతుంది. పన్నులువేస్తే కష్టం; వెయ్యకపోతే పని జరగదు. డబ్బయితే మనకు లేదుగాని, మనకువున్న కోర్కెలుమాత్రం డబ్బు భాగావున్న అమెరికా వంటి దేశాలతో మాత్రం దీటుగా ఉంటున్నాయి. ఇప్పుడు ఆస్పత్రుల సంగతే తీసుకుందాం. వీటిని కిట్టడానికి, అందులో మంచాలను ఏర్పాటు చెయ్యడానికి, ఇంకా ఇతరమయిన సౌకర్యాలు సమకూర్చడానికి లక్షలు, కోట్లు కావాలి. ఈ అన్నికోర్కెలను తట్టుకోవడం బ్రహ్మప్రయత్నం అయిపోతుంది."

గ్రామాల ధనం పట్నాలపై ఖర్చు

"ఇప్పుడు ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బునంతా పట్టణాలమీదనే ఖర్చుపెడుతున్నదని ప్రజలలో ఒక అందోళన బయలుదేరుతోంది. అలాటిఆరోపణలు చేస్తున్నారు గ్రామాలలో 488 వైద్యాలయాలు పెడితే వాటిల్లో పని చేసేందుకు డిగ్రీవున్న డాక్టరు ఒక్కడూ ముందుకు రావడంలేదు. ఇది నిజంగా విచారకారణంగా ఉంది. ఈ డాక్టర్లకు గ్రామాలకు పోవడం, అక్కడ వైద్యంచెయ్యడం నచ్చడంలేదు. ఇక ఇందులో మనస్సునుదాచి లాభం లేదు. ఇది ఇట్లాసాగేందుకు వీలులేదు. దీన్ని పరిష్కరించేపెయ్యాలి. రాష్ట్ర భవిష్యత్తును, దేశఅభివృద్ధిని ఆలోచించి యీ డాక్టర్లు తమంతతామై గ్రామాలకు పోతారా? లేకపోతే వారిని బలవంతంచేసి, అటు పెడితేనేగాని తీరదు అని ప్రభుత్వంచేత అనిపించుకుంటారా? రాష్ట్రంలో 18వైద్యాలయాలలో ఆడ డాక్టరే లేనట్లు తెలుస్తోంది. వీరికోసం కళాశాలల్లో నూటికి 20 స్థానాలు కేటాయించాం. కాని వీరు జానపద ప్రజాసేవ చెయ్యడానికి ముందుకు రాకపోవడం విచార్యం. ఇక గ్రామాలకు డాక్టర్లను పంపించాలి అంటే, ఆడవాళ్లకు కేటాయిస్తున్న స్థానాలను తగ్గించక తప్పనిస్థితి ఏర్పడుతోంది. ఈ స్థితి ఏర్పడకూడదని, ఆడపిల్లలు, మెత్తని హృదయాలు కలవారు కాబట్టి, మగవారికంటే కనికరం ఎక్కువగా వున్నవారు కాబట్టి, ప్రభుత్వ విజ్ఞప్తిని చెవిని పట్టించుకుంటారని, నేను జానపదుడునే గనుక, ఈ విజ్ఞప్తిని చేస్తున్నాను" అన్నారు.

దేశంలో అన్నీ గుంటూర్లు, అన్నీ విశాఖపట్నాలుకావు. పల్నాడు వంటి ప్రాంతాలుగూడా ఎన్నో వుంటాయి. అక్కడి జనులకుగూడా తమకు వైద్యం చేసేందుకు డాక్టర్లు కావాలని వుంటుంది. అక్కడ మీ అవసరంవుంది" అని విశదంచేశారు.

నివారణోపాయాలు ముఖ్యం

రోగలక్షణ నిర్ణయ భవనానికి (పాథాలజీబ్లాక్) ప్రారంభం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి ఇదిఅన్నిటికీ పనికివచ్చే భవనంగా ఉపయోగపడగలదన్నారు. ఏజన్సీప్రాంతాలలో విచిత్రమైన వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఇది నాకు చాలా ఆందోళనకలిగిస్తుంది. వారికి వైద్యసహాయం లభింపజేయాలి. వైద్యులు గ్రామాలకువెళ్లి పనిచేసే సమస్యపట్ల తగుశ్రద్ధవహించి పరిష్కరించాల్సివున్నది. వైద్యులు సేవాసక్తి అలవర్చుకోవడం మంచిది. వ్యాధులు, దారిద్ర్యం, అజ్ఞానం, వీటిని నిర్మూలించాలి. వ్యాధుల నివారణ, చికిత్స రెండుకూడ ముఖ్యమైనవాటే. వైద్యములో పరిశోధన చాలాఅవసరం. ఆధునిక పద్ధతులతో వైద్యులు పరిచయం కల్పించుకుంటూ వుండాలి" అన్నారు.

హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ కె. ఉమామహేశ్వరం, పి. సత్యనారాయణరాజు, జైళ్లి ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ యస్. ఎ. అయ్యంగారు, జిల్లాకలెక్టరు శ్రీ భగవాన్‌దాసు, ఉన్నత పోలీసుఅధికారులు, రెడ్‌క్రాస్ కార్యదర్శులు, వైద్యసంఘాధ్యక్షులు శ్రీ జి. వి. హనుమంతరావు, శాసనసభ్యులు, పురపాలక సంఘాధ్యక్షులు, సభ్యులు, పాల్గొన్నారు. శ్రీ యం. మునుస్వామి వందన సమర్పణ చేశారు.

సగౌరవ ధర్మనిర్వహణ

తరువాత వైద్యకళాశాల విద్యార్థినుల వసతిగృహానికి శ్రీ కళా వెంకట్రావు ప్రారంభం చేశారు. వార్డెన్ శ్రీమతి పి. శకుంతలాదేవి స్వాగతమిచ్చారు. ఆ పైన మేజరు శ్రీ కె. ఎస్. రావుతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. వైద్యుల సమావేశంలో ప్రసంగిస్తూ వృత్తిధర్మాన్ని నెరవేరుస్తూ గౌరవాన్ని కాపాడుకోవాలని ఫిర్యాదులకు అవకాశం యివ్వరాదని ఉద్బోధించారని తెలిసింది. ఆస్పత్రి నిర్వహణపై వచ్చిన ఫిర్యాదులను గురించి శ్రీ కె. ఎస్. రావు ఆస్పత్రినూపరిం టెండెంటు శ్రీ మునుస్వామితోను, వైద్యకళాశాల ప్రిన్సిపాలు శ్రీ జగన్నాథరెడ్డితోను చర్చించారు. ప్రభుత్వ వైద్యులు ప్రాక్టీసు చేసుకోవడం కొనసాగనివ్వడానికి అధికారులు విముఖత వెల్లడించినట్లు. యీవిషయమే ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు తెలిసింది. మేజరు కె, ఎస్. రావును మావిలేఖరి కలుసుకోగా కొందరిమీద వచ్చిన ఫిర్యాదులు ఋజువయితే చర్య తీసుకుంటామని చెప్పారు.

యువజనకాంగ్రెసు శిక్షణ శిబిరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: సెప్టెంబరు 24 వ తేదీనించి ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల యువజనకాంగ్రెసు కార్యకర్తలకు అఖిలభారత కాంగ్రెసు సంఘం న్యూఢిల్లీలో శిక్షణశిబిరం ఏర్పాటు చేస్తున్నది. సుమారు 50 మందికి ఈ శిబిరంలో శిక్షణ ఇస్తారు. శ్రీ నెహ్రూ, శ్రీ ధేబర్, పండితపంత్ మొదలైనవారు శిక్షణశిబిరంలో ప్రసంగిస్తారు.

రోంలో సోపలిస్టుల ప్రదర్శన

రోం, సెప్టెంబరు 20: భారతదేశంలో పోర్చుగీసు సామ్రాజ్యవాదం అంతంకావాలని కోరుతూ నేడు రోం దరు సోపలిస్టు యువకులు శ్రీ జాన్ పాయ్ అధ్వర్యాన పోర్చుగీసు రాయబార కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపారు. వీరంతా 22 దేశాలకు చెందినవారు. ఇక్కడ 3 రోజులుగా అంతర్జాతీయ సోపలిస్టు యువజన సమావేశం జరుగుతున్నది.

కార్యాలయంలోనుంచి ఒక గుమస్తా బయటకువచ్చి "ఇక్కడెవరూ లేరు—నేనొక్కడినే వున్నాను. మీతో సంప్రతించడానికితగినవారో దొరేదు" అని చెప్పాడు. ప్రదర్శకులు చెదిరిపోయారు.

వర్షం హెచ్చే సూచనలు

మద్రాసు, సెప్టెంబర్ 21: ఆంధ్ర కోస్తాజిల్లాలలో అక్కడక్కడ జల్లులు పడ్డాయి. ఎల్లుండి ఉదయంవరకూ శ్రీకాకుళం, విశాఖ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో జల్లులు పడతాయి.

తరువాత రెండుమూడుజిల్లాలలోను కోస్తా జిల్లాలలో వర్షంహెచ్చే సూచనలు కనబడుతున్నాయి.

కేంద్రం గత 24 గంటల్లో జనవరి 1 నుంచీ సంవత్సర సరాసరి

కళింగపట్నం	—	82.7	40
నర్సాపురం	—	80.9	—
కాకినాడ	—	85.8	41
బందరు	—	27.1	41
నెల్లూరు	—	15.9	39
ఒంగోలు	—	17.5	34
రేంటచింతల	—	23.7	28
విశాఖపట్నం	—	29.0	38
అనంతపూరు	—	17.7	24
ఆరోగ్యవరం	—	10.3	28
కడప	—	—	30
కర్నూలు	—	33.5	25
హైదరాబాదు	—	36.5	29
మదరాసు	—	29.9	50

శ్రీ పోలిరెడ్డి

మద్రాసు, సెప్టెంబరు 21: రాష్ట్ర పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పోలిరెడ్డి, తెలంగాణాలో వేలిపనుల ప్రదర్శనవిర్పాట్లకోసం నిన్నరాత్రి వెళ్లారు.

గుంటూరు వైద్యకళాశాల విద్యార్థినుల వసతిగృహం. ఈ భవనానికి ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావు గారు ప్రారంభోత్సవం చేశారు.



గుంటూరు వైద్య కళాశాల "పాథాలజీ బ్లాకు" ఈ భవనానికి ముఖ్యమంత్రి శ్రీయుత గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు.

తక్కువ ఖర్చుతో భవన నిర్మాణం

ఈ భవనానికి రు. 14 లక్షలు ఖర్చవుతుందని అంచనావేశారు. కాని తీరా రు 10 లక్షల 50 వేలే అయింది. ప్రభుత్వం రు 12 లక్షలు మంజూరు చేసింది. ఇది కాకా విశాలమయిన కాంపౌండుతోటల భవనం, 180 అడుగుల పొడవు, 80 అడుగుల వెడల్పుగల రెండు అంతస్తులు కలిగివున్నది. పాథాలజీ, బాక్టీరియాలజీ, పరిశోధనలు, హైజీన్, పారాసిటాలజీ, పరిపాలనా కార్యాలయాలు, కళాశాల కార్యాలయాలు, స్త్రీల విశ్రాంతిగృహ, ఈ మొదలయినవాటన్నింటికీ ప్రత్యేకంగా తేర్పాటుఉన్నది. వివిధశాఖలకు రు 5 లక్షలు విలువగల ఆధునికమయిన పాథమికామగ్రి అమర్చారు. ఈ భవనాన్ని ఆనుకొని రెండు పెద్దహాలులున్నవి. వీటిలో మగవిద్యార్థుల విశ్రాంతిగదులు, తదితర కార్యాలయాలు, పిక్ నిక్ మందిరం, లెక్చర్ గ్యాలరీ ఉన్నవి.

స్త్రీల వసతి గృహం

విద్యార్థినులకు యిందులోనుంచి ప్రత్యేకంగా వసతి గృహం లేదు. 1946 నుంచి గూడా ప్రభుత్వ స్త్రీల కళాశాల వసతి గృహంలోనే ఉంటూ వచ్చారు. ఆ తరువాత మరో చోటికి మారారు. అక్కడినుంచి గూడా ఖాళీ చేయవలసి వచ్చింది. ఆ పిమ్మట కళాశాల అధికారులు 2 వ యిల్లు అద్దెకు తీసుకొని, వసతి గృహంగా వినియోగించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం రు ఎనిమిదిన్నర వేల వ్యయంతో, రు 2 లక్షలు ఖర్చు పెట్టి, కట్టించారు. దీని నిర్మాణం 1956 నాటికి అయింది. 50 మంది విద్యార్థినులకు యిందులో వసతి ఉంటుంది. మరుగుదొడ్డు భవనాలను విస్తరింప చేయడానికి వీలున్నవి.

ఆంధ్రదేశమంతటా ముఖ్యకేంద్రములలో
నేడే చూడండి!

ఆర్.ఆర్.పిక్చర్సు వారి
గువేబకావళి



ప్రతివారికీ తెలుసు—

అందువల్లనే అధిక
సంఖ్యాకులు ఇతర
టీలకంటె
బ్రూక్
బాండ్
టీనే
సేవించు చున్నారు!

కాసినో (మద్రాసు) లో
23-వ తేదీ శుక్రవారంనుండి
జేవదాను నిర్మాతలు నిర్మించిన మరో గొప్ప ఉత్తమ చిత్రరాజం ...
వినోదావారి
★ కన్యాశుల్కము ★
(తెలుగు)
* సావిత్రి * ఎన్. టి. రామారావు.



మోబిలూబ్రికేషన్
సర్వీసు పొందుటకు
కారును తీసుకు వెళ్లుట మరవకండి!
ఎగురుచున్న ఎఱ్ఱని గుఱ్ఱపు
దివ్యమార్గం చూపు
మాత్రమే దొరకుతుంది
వాకూమ్ ఆయిల్ కంపెనీ
(కంపెనీ పరిమిత బాధ్యత పరిమితము)

Printed and Published for NageswaraRao Estates Ltd., by Kotha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St. Madras - 1. Editor S. Sambhu Prasad.